గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 158 : : హైదరాబాద్, శనివారము 17 - 6 - 1961 : : 4 పేజీలు 7 నయాపైసలు

సంగల్ ఎరువుల ఫ్యాక్టరీ

న్యూఢిల్లీ, జూన్ 16

ఈ సంవత్సరం డిసెంబరి [illegible] తేదీన ప్రారంభించబడిన సంగల్ ఎరువుల ఫ్యాక్టరీ జూన్ 18 వతేదీనుండి రోజుకు 700 టన్నుల నత్రజని ఎరువును ఉత్పత్తి చేస్తున్నది.

[illegible] రోజుకు 800 టన్నుల ఎరువు ఉత్పత్తి కావడానికి మరో [illegible] పట్టగలదు. ప్రస్తుతము చాలినంతగా విద్యుచ్ఛక్తి లభించడంలేదని అలాగే పారిశ్రమంనుండి విద్యుచ్ఛక్తి సరఫరా సరిస్థితి అభివృద్ధి చెందగలదని భావించబడుతున్నది.

గుజరాత్ నూనెఉత్పత్తి కర్మాగారం

అహ్మదాబాద్, జూన్ 16

గుజరాత్‌లో జరోడాకు సమీపంలో ఏర్పరచబడే నూనెఉత్పత్తి కర్మాగారంలో గుజరాత్ మరియు కేంద్రప్రభుత్వాలు భాగస్వామిగా నుంటాయి. గుజరాత్ ప్రభుత్వం ఈ కర్మాగార నిర్మాణానికి తగినంత డబ్బును పెట్టుబడిపెట్టే సిద్ధంగాఉన్నట్లుల గుజరాత్ ముఖ్యమంత్రి డాక్టర్ జీవరాజ్ మెహతా తెలిపినట్లు కేంద్ర సహాయ మంత్రి శ్రీ కె. డి. మాలవీయ సూచించారు.

ఒరిస్సాలో ఈ నెల 27 తర్వాత మంత్రివర్గ నిర్మాణం

కేరళ అసెంబ్లీలో మళ్లీ కమ్యూనిస్టుల వాకౌట్

గోపాలన్ నిరశనదీక్షపై విరామతీర్మాన నిరాకరణ: దీక్షవిరమణ జరగాలని ఆహార మంత్రి పౌలన్ ప్రకటన

తిరువనంతపురం, జూన్ 16

కేరళప్రభుత్వ అనుసరిస్తున్న వైఖరిని నిరసిస్తూ శ్రీ ఎ. కె. గోపాలన్ నిరాహారదీక్ష సాగిస్తున్న కారణాన కమ్యూనిస్టు సభ్యులు రెండవ పర్యాయం శుక్రవారం అసెంబ్లీ నుంచి వాకౌటు చేశారు. శ్రీ గోపాలన్ సాగిస్తున్న నిరశనదీక్షను ప్రస్తావిస్తూ అసెంబ్లీ కమ్యూనిస్టుపార్టీ డిప్యూటీ లీడర్ శ్రీ అచ్యుతమీనన్ సభలో నేడు ప్రతిపాదించ దలచిన విరామ తీర్మానాన్నిసభాపతి సి. హెచ్. మహ్మద్‌కోయా తోసిపుచ్చిన కారణాన యీ అసెంబ్లీలో జరిగే చర్చలందు లగ్నమని ఆయన ప్రకటించి కమ్యూనిస్టు సభ్యులతో ఆయన సభనుంచి బయటకు వచ్చారు.

ఈ రోజు అసెంబ్లీ సమావేశము జరగడానికిముందు కమ్యూనిస్టుపక్షానికి చెందినవ్యక్తులు, అమరావతిలోని రైతులు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించి నివాదాలు చేస్తూ అసెంబ్లీకు ప్రదర్శన జరిపారు. [illegible] యిచ్చిన తీర్పును పురస్కరించుకొని వ్యవసాయ శాఖమంత్రి శ్రీ ఇ. పి. పౌలన్ చేసిన ప్రకటనలో అమరావతిలో తలెత్తిన పరిస్థితులను సర్దుబాటు చేయుటకయి ప్రభుత్వం అవసరమయిన చర్యలు తీసుకొన నిశ్చయించిందన్నారు. అక్కడ భూములను ఖాళీచేసిన రైతులకు ప్రత్యామ్నాయంగా మరొకచోట భూములు మంజూరు చేయబడతాయని, లోగడ వారికి భూములను యిచ్చివుంటే అవి యికముందు నిరుపయోగమయ్యే స్థితిలో వుంటాయని ఆయన పేర్కొన్నారు.

రైతులకు లోగడ లభించవలసిన ఉచిత రేషన్‌లు సరిపోవటం లేదనేది ప్రభుత్వంగుర్తించిందని ఆవిషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందనిఆహారమంత్రి శెప్పారు.

ఈ హామీలనుగమనించి శ్రీగోపాలన్ సాధ్యమయినంత త్వరలో తన ఉపవాసదీక్షను విరమించాలని వ్యవసాయ మంత్రి అన్నారు.

(చివర పేజి చూడుడు)

కోసీ బ్యారేజి నిర్మాణం

పాట్నా, జూన్ 16

రు. 16 కోట్ల వ్యయంతో నిర్మించబడే కోసీబ్యారేజి పని మూడింటరెండు వంతులు పూర్తి అయినదని ఐతే ప్రస్తుతము వర్షాల మూలాన పని మందముగా సాగుతున్నదని తెలుపబడుతున్నది.

కేరళ అసెంబ్లీ ముస్లిం లీగ్ గ్రూప్ నూతన నాయకుని ఎన్నిక

త్రివేంద్రం, జూన్ 16

కేరళ అసెంబ్లీ ముస్లింలీగ్ గ్రూప్ నాయకుడుగా కె. హసన్ గనీ నిన్న ఎన్నికయ్యాడు. పూర్వ నాయకుడు మహమ్మద్ కోయా లీగ్ నుండి రాజీనామాచేసి స్పీకర్‌గా ఎన్నికయినందున యీ కొత్త నాయకుని యెన్నిక అవసరమయింది.

అమరావతి భూముల సమస్య

పరిష్కారమయ్యే సూచనలు

కొట్టాయమ్, జూన్ 16

గత 11రోజులనుండి కమ్యూనిస్టు నాయకుడు ఎ. కె. గోపాలన్ నిరశనదీక్ష బూనడానికి కారణమైన అమరావతి భూముల సమస్య పరిష్కారమయ్యే అవకాశాలు కాన్పిస్తున్నాయని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది

ఇక్కడ కేరళ హోంమంత్రి పి. టి. చాకో కేరళ శాసనసభ ప్రతిపక్ష నాయకుడు ఇ.ఎం.ఎస్. నంబూద్రిపాద్ ఉన్నారు. వీరు ఈసమస్యకు ఒకపరిష్కారాన్ని సాధించగలరని భావింపబడుతున్నది.

శ్రీ రాజేశ్వర్ దయాళ్

న్యూఢిల్లీ, జూన్ 16

ఈనెలాఖరులోగా శ్రీరాజేశ్వర్ దయాళ్ కరాచీలో భారత హైకమిషనర్‌గా తమఉద్యోగాన్ని స్వీకరించగలరని తెలుస్తున్నది.

ఉస్మానియా యూనివర్సిటీలో ప్రొఫెసర్లకు శిక్షణ

హైదరాబాదు, జూన్ 16

అమెరికన్ సాహిత్య, సాంఘిక శాస్త్ర ప్రొఫెసర్లు 20 మంది జూన్ 26 వ తేదీని ఉస్మానియా యూనివర్సిటీలో చేరుతున్నారు. వారు ఇక్కడ భారతదేశం గురించి సమగ్రంగా నేర్చుకొంటారు. 17 మంది పురుషులు, ముగ్గురు మహిళలు గల ఆ అధ్యాపక బృందం హైద్రాబాదులో ఆగస్టు మొదటి తేదీవరకూ ఉంటుంది.

భారతదేశంలోని అమెరికన్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఉస్మానియా యూనివర్సిటీలో ఒక ప్రత్యేక విద్వద్గోష్ఠి జరుపనున్నది. ఈ దేశంలో ఇలాంటి గోష్ఠి ఇంతకు ముందెన్నడూ జరగలేదు.

యూనివర్సిటి ప్రొఫెసర్లు, ప్రముఖుల ఉపన్యాసాలు, స్థానిక యాత్రా ప్రదేశాల సందర్శన మొదలైన అంశాలు గల సంపూర్ణ కార్యక్రమము ఒకటి ఏర్పాటు చేసినట్లు ఆగోష్ఠి కార్యక్రమము నిర్వహిస్తున్న ఉస్మానియా యూనివర్సిటి సంస్కృత శాఖాధికారి డాక్టర్ ఏ. శర్మ తెలిపారు.

ప్రతిరోజు ఉదయం భారతీయ భాషలు, భూగోళం, సాహిత్యాలు, చరిత్ర పురాతన, మధ్యమ, ఆధునిక యుగాలు - రాజకీయ వ్యవహారాలు, ఆర్థిక పరిస్థితులు, విదేశ సహాయము, విద్యా, సాంఘిక పరిస్థితులు, విద్య, లలిత కళలు మొదలగు అంశాల మీద ఉపన్యాసాలు ఉంటవి. వీటిని ఈదేశం సందర్శిస్తున్న ఆ అమెరికన్ ప్రొఫెసర్లకు ఎంతో ఉపయుక్తంగా ఏర్పాటు చేశారు.

మధ్యాహ్నం పూట బుద్ధుడు జీవితంలోని సహస్రాబ్ది వరకూ భారతీయ మహా పురుషులను గురించి ప్రముఖ, నాయకులు ప్రసంగిస్తారు.

వారికోసం భారతీయ నృత్య సంగీత కార్యక్రమాలను కూడా విరివిగా ఏర్పాటుచేశారు. వారంతా మ్యూజియాలు, నాగార్జున సాగర ప్రదేశము అజంతా ఎల్లోరాలను సందర్శిస్తారు. బృందాలుగా గానీ లేదా ఇద్దరు ముగ్గురు గల జట్లుగా గాని భారతీయ కుటుంబాలను సందర్శించి భారతీయ కుటుంబ జీవిత ఆచార వ్యవహారాలను ఆకళింపు చేసుకొంటారు.

ఆ అమెరికన్ ప్రొఫెసర్లలో 5 రాష్ట్రాలకూ, పోర్టోరికోకు చెందిన వారు గలరు. .....

ఉస్మానియా డిప్.ఓ.ఎల్, బి.ఓ.ఎల్. పరీక్షా ఫలితాలు

హైద్రాబాదు, జూన్ 16

ఉస్మానియా యూనివర్సిటి డిప్. ఓ. ఎల్, బి. ఓ. ఎల్ పరీక్షల ఫలితాలు దిగువ ఇస్తున్నాం:

ఎంట్రెన్స్

సంస్కృతం: 2 7 12 17 23 25 27 28 29 32. తెలుగు: 34 36 37 38 43 44 47 48 51 54 56 57 61 68 73 75 76 అరబిక్: 77 78 79 81 82 84 85 86 87 88 89 90 91 92. ఉర్దూ: 94 95 96 98 99 100 101 102 103 104 105 106 107 110 111. హిందీ: 112 113 114 117 119 120. మరాఠీ: 121 122 125.

డిప్. ఓ. ఎల్

సంస్కృతం: 14 వ నంబరు విద్యార్థి శ్రీ బి. నరసింహాచార్యులు ప్రథమ శ్రేణిలో ప్యాసయ్యారు. ద్వితీయశ్రేణి: 2 3 7 8 12 16 17 20 23 తృతీయ: 6 11 15 18.

24 నంబరు కంప్లీటు చేశారు. 1 4 13 21 నంబర్లు 1 3 గ్రూపుల్లోను 19 నంబరు 1 2 గ్రూపుల్లోను నెగ్గారు.

తెలుగు: ద్వితీయశ్రేణి: 31 36 38 40 45 59 60 61 తృతీయశ్రేణి: 27 28 33 35 37 39 50 51 58 70. 44 67 68 కంప్లీటుచేశారు. 53 II అండ్ III గ్రూపుల్లో ప్యాసయ్యారు.

ఉర్దూ: 76 నంబరువిద్యార్థి మహ్మద్ హబీబుద్దీన్ ప్రథమశ్రేణిలో నెగ్గారు. ద్వితీయశ్రేణి: 89 90. తృతీయశ్రేణి: 91 93. 80 95 కంప్లీటు చేశారు.

హిందీ: తృతీయశ్రేణి: 103 104. 96 నంబరు I అండ్ II గ్రూపుల్లోను 105 నంబరు II అండ్ III గ్రూపుల్లోను నెగ్గారు.

మరాఠీ: 109 నంబరు విద్యార్థి శ్రీ దినకర్ దేశపాండే ప్రథమశ్రేణిలో నెగ్గారు. ద్వితీయశ్రేణి: 106 107 110 111 112 114. 113 తృతీయశ్రేణిలోప్యాసయ్యారు.

బి. ఓ. ఎల్

సంస్కృతం: తృతీయశ్రేణి: 2 3 5 6. 7 అండ్ 10 కంప్లీటుచేశారు.

తెలుగు: ద్వితీయశ్రేణి: 13 15 32 35 46 51 93. తృతీయశ్రేణి: 14 22 23 29 30 33 36 38 40 52 19 28 48 49 50 నంబర్లవారు కంప్లీటుచేశారు 11 12 16 17 20 24 31 34 39 43 44 45 నంబర్లవారు. II అండ్ III గ్రూపుల్లో 47 నంబరు విద్యార్థి I అండ్ II గ్రూపుల్లో నెగ్గారు.

ఉర్దూ: ద్వితీయశ్రేణి: 64 67 70. తృతీయశ్రేణి: 54 57 63 74. 56 కంప్లీటుచేశారు. 53 69 నంబర్లు 2 3 గ్రూపుల్లో నెగ్గారు.

హిందీ: ద్వితీయశ్రేణి: 78 87 90 92. తృతీయశ్రేణి: 76 77 85 88 91. 80 II అండ్ III గ్రూపుల్లో. 84 I గ్రూపులో నెగ్గారు.

కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీనాయకునిగా శ్రీ పట్నాయక్ ఎన్నిక

22 వ తేదీన ఒరిస్సా మంత్రివర్గనిర్మాణ వ్యవహారంపై కాంగ్రెస్ కేంద్ర పార్లమెంటరీ బోర్డు పరిశీలన

కటక్, జూన్ 16

నూతనముగా ఎన్నుకోబడిన ఒరిస్సా శాసన సభలోని కాంగ్రెసుపార్టీ నాయకునిగా నేడు ఉత్కళ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ బిజయానంద పట్నాయక్ ఎన్నుకోబడినాడు. ఉపనాయకునిగా బీరేన్ మిత్ర ఎన్నికయినాడు.

140 స్థానాలుగల ఒరిస్సా శాసన సభకు జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ 82 స్థానాల గెలచిన సంగతి పత్రికా పాఠకులకు విదితమే.

ప్రదేశ్ కాంగ్రెసు కమిటి కార్యాలయంగల స్వరాజ్య ఆశ్రమంలో ఒరిస్సా కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టి సమావేశం జరిగింది.

సమావేశానంతరం పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ శ్రీ బిజయానందపట్నాయక్ చాలా సుహృద్భావ వాతావరణంలో లెజిస్లేచర్ పార్టి సమావేశం జరిగిందన్నారు.

సమావేశంలో అందరికీ హరేకృష్ణ మెహతాబ్ లేకపోరత కాన్పించిందన్నారు. డాక్టర్ మెహతాబ్ ఈ సమావేశానికి ఆహ్వానింప బడినారట, కాని వారు రాలేదు. ఒరిస్సాలో నూతన మంత్రివర్గ నిర్మాణాన్ని గూర్చి కలకత్తా మీదుగా ఢిల్లీకి రేపు పట్నాయక్ బయలుదేరుతున్నాడు. జూన్ 20 వరకు తాము ఢిల్లీలో ఉండగలమని అప్పటివరకు ప్రధాని నెహ్రూ కులులోయనుండి రాజధానికి తిరిగి రాగలరని పత్రికా ప్రతినిధులకు పట్నాయక్ సూచించాడు.

ఒరిస్సాలో కాంగ్రెస్ మంత్రివర్గం సంఖ్య ఎంత ఉండాలో నిర్ణయించడానికి ఈ నెల 22 వ తేదీన కాంగ్రెస్ కేంద్ర పార్లమెంటరీ బోర్డు సమావేశ మవుతున్నది. జూలై 27 వ తేదీలోగా ఒరిస్సాలో నూతన మంత్రివర్గ ప్రమాణ స్వీకారం జరిగే అవకాశంలేదు. ఎలక్షన్ కమిషన్ ఒరిస్సా శాసనసభకు ఎన్నికయిన సభ్యులపేర్లు ఈ నెల 20 వ తేదీన గజెటులో ప్రకటించగలదు. ఆ తర్వాత ఒరిస్సాలో అధ్యక్ష పాలనను ఎత్తివేస్తూ ప్రకటన జరుగాల్సి ఉన్నది.

ఒరిస్సా మాజీముఖ్య మంత్రి విశ్వనాథదాస్ పార్టి నాయకత్వానికై శ్రీ పట్నాయక్ పేరును ప్రతిపాదించగా మాజీ ఒరిస్సా మంత్రి పవిత్ర మోహన్ ప్రధాన్ బలపరచాడు. ఉపనాయకత్వానికి బీరేన్ మిత్ర పేరును పట్నాయక్ ప్రతిపాదించగా చిత్తరంజన్ నాయక్ బలపరచాడు.

ఒరిస్సాలో నదుల పొంగు తగ్గుదల

కటక్, జూన్ 16

మహానదితోసహా ఒరిస్సా రాష్ట్రపు అన్ని ప్రధాన నదులలో వరదనీరు తగ్గుదల సూచిస్తున్నదని వార్తలు చేరాయి.

గత వారం అధిక వర్షాలవల్ల మహానది బ్రహ్మణిలై తరణి సాలంది సువర్ణరేఖ మరికొన్ని నదులు పొంగాయి.

శ్రీమతి ఇందిరా గాంధీకి పౌరసన్మానం జరుపనిర్ణయం

నిజామాబాద్ మున్సిపాలిటీ తొలిసమావేశంలో

(మా విలేఖరి)

నిజామాబాద్, జూన్ 16

నిజామాబాద్ పురపాలక సంఘ సమావేశము మునిసిపాలిటీ అధ్యక్షులు శ్రీ కె. వి. గంగాధర్ అధ్యక్షతన జూన్ 15 న జరిగినది. మునిసిపాలిటీ ఎన్నికల పిదప యిదే మొదటి సమావేశము. దీనిలో సబ్ కమిటీల ఎన్నికలు జరుగగా ఈ దిగువ సభ్యులు ఆయా సబ్ కమిటీలకు ఎన్నికైనారు. యీసభ్యుల గడువు ఒకసంవత్సరము; నిర్మాణ కమిటీ గడువు 4 నెలలు నిర్ణయించబడినది. ఈకమిటీ వారములో మూడుసార్లు సమావేశముకావలయునని సూచించబడినది.

ఆర్థిక సంఘం:- శ్రీ హరి నారాయణ, శ్రీ కె. జనార్దన్ రెడ్డి, శ్రీ వి. యస్. వీరయ్య, శ్రీ భీమయ్య, డా॥ అబ్దుల్లాఖాన్.

నిర్మాణ సంఘం:- శ్రీ టి. నారాయణరావు, శ్రీ వి. నర్సింలు, శ్రీ ఆశీర్వాదం.

న్యాయ సలహా సంఘం:- శ్రీ ఎ. చిన్నయ్య, శ్రీ పి. నర్సింగరావు, శ్రీ హరినారాయణ, శ్రీ కమురొద్దీన్, శ్రీ రాజ్‌గంగేశ్.

పారిశుద్ధ్యసంఘం:- శ్రీ జి. పోశెట్టి (గంగపుత్ర) శ్రీ జి. రాంజి, శ్రీ గజానందు, శ్రీ మురళీధర్ అట్లూరి, శ్రీ నీలయ్య.

స్థానిక లైబ్రరికి శ్రీ టి. నారాయణరావును ప్రతినిధిగా ఎన్నుకొన్నారు. ఈ సమావేశములో మునిసిపాలిటీ అధ్యక్షులు శ్రీ కె. వి. గంగాధర్ జులైలో శ్రీమతి ఇందిరా గాంధి నిజామాబాద్ కురాబోవుచున్నదని, మునిసిపాలిటీతరపున సన్మానించవలయునని ప్రతిపాదన జరగా సభ్యులు ఏకగ్రీవముగా ఆమోదించినారు.

ఒరిస్సాలో జరిగిన ఎన్నికలు

కాంగ్రెసుపై గణతంత్రపరిషత్తు, పి. ఎస్. పి ఆరోపణలు

భువనేశ్వర్, జూన్ 16

ఈమధ్య ఒరిస్సాలో జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ విజయాన్ని సాధించుటకు అక్రమనీతి బాహ్యమైనశాసన విరుద్ధమైన విధానాల అనుసరించినదని గణతంత్ర పరిషత్ కార్యవర్గం ఆరోపించినది. ఈ ఆరోపణ విచారణకై న్యాయవాదుల సంఘాన్ని పార్లమెంటు ఏర్పాటు చేయవలెనని కోరినది.

ఎన్నికల చట్టపు నిబంధనలకుమించి ఒరిస్సా మధ్యంతర ఎన్నికలలో కాంగ్రెసు అధికంగా డబ్బును ఖర్చుచేసిన దని ఉత్కళ ప్రజాసోషలిస్టు పార్టి ఆరోపించినది. ఎన్నికల కమిషన్‌గానీ లేక మరే స్వతంత్రమైన వ్యవస్థగాని ఈ వ్యవహారాన్ని విచారించాలని కోరినది.

బిహార్ రాష్ట్రంలో నదులపొంగు

అధిక వర్షాల మూలముగా పలుతావుల్లో గ్రామాలముంపు, రోడ్లకు నష్టం

ఆరా, జూన్ 16

దుర్గావతి, కుదా, సోరా, కావో తదితరనదులు ఒకవారం నుండి కురుస్తున్న అధికవర్షాల వల్ల పొంగువారి ప్రవహిస్తున్నవి. షాహాబాద్ జిల్లాలో ఈనదుల ఒడ్డున గల గ్రామాలు చాలా కొట్టుకొని పోయాయి. చాలాకుటుంబాలు తమ పశువులు ఇతర ఆస్తిపాస్తుల తీసుకొని సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోతున్నారు.

దారిగామ్‌వద్ద గత బుధవారం పన్నెండు దున్నపోతులు నదివరదల్లో కొట్టుకొనిపోయాయి. డెహ్రిసోనేల మధ్యగల పూర్తి ప్రదేశం వరదబు మరియు వానినీరుతో పెద్దజలాశయంలా కాన్పిస్తున్నది. గ్రాండ్ ట్రంక్ రోడ్డు ప్రక్కనగల గ్రామాలలో చాలా యిండ్లలో నీరు ప్రవేశించింది.

పాట్నా సెంట్రల్ షాహాబాద్ మధ్యగల రోడ్డు రెండు ప్రదేశాలలో గండిపడింది. ఒకరైలు రోడ్డుమిద్దె కూడా దెబ్బతిన్నది. బిక్రమ్‌గంజ్, సాసారామ్‌ల మధ్యగల రోడ్డుగూడా పలుతావుల్లో దెబ్బతిన్నది.

జాతీయ పాత్యగ్రంథాల అమ్మకం

హైద్రాబాద్, జూన్ 16

జాతీయ పాత్య గ్రంథాలు తేలికగాను త్వరగాను అందటానికి వీలుగా యీసంవత్సరం జాతీయ పాత్య గ్రంథాలు, డిపార్టుమెంటల్ ప్రచురణల అమ్మకం స్థానికసంస్థలకు అప్పగించబడింది. సమితులున్నప్రాంతాలలో పంచాయతీ సమితులు, సమితులు లేని ప్రాంతాలలో జిల్లా పరిషత్తులు, మునిసిపల్ ప్రాంతాలలో మునిసిపాలిటీలు, జంటనగరాలలో హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్, యానాంప్రాంతంలో యానాంవిద్యాశాఖ డైరెక్టరు, ఆంధ్రప్రాంతం, ఏజన్సీప్రాంతాలలో కాకినాడలోవున్న ఏజన్సీవిద్యాధికారి, తెలంగాణా ఏజన్సీ ప్రాంతాలలో ఆయా జిల్లా విద్యాశాఖాధికారులు పుస్తకాల అమ్మకానికి సంబంధించిన బాధ్యులు ఆయా ప్రాంతాలలో పాత్యగ్రంథాలు సక్రమంగా అమ్మి పంచే బాధ్యత యీ స్థానికసంస్థలదే. ప్రజలు, విద్యాసంస్థల్ల అధిపతులు స్థానిక సంస్థలతో సహకరించి యీపథకం విజయవంతమయేటట్లు తోడ్పడవలసిందిగా విజ్ఞప్తిచేయటమయింది. విక్రయకేంద్రాలలోపత్తిడి రాకుండా వుండటానికై హెడ్ మాస్టర్లు వాళ్ళ పాఠశాలలకు కావలసిన పాత్యగ్రంథాలన్నీ రొక్కం చెల్లించి కొని, వెంటనే ప్రభుత్వం నిర్ణయించిన ధరకే విద్యార్థులకు పంచిపెడతారు.

డెమాస్కస్‌లో "చిత్ర" నాటక ప్రదర్శనం

న్యూఢిల్లీ, జూన్ 16

డెమాస్కస్‌లో విశ్వకవిటాగూర్ శతజయంత్యుత్సవాల సందర్భంగా స్థానిక ఉత్సవాల సంఘం యీనెల 18వ తేదిన చిత్ర అనే టాగూర్ నాటికను అరబ్బీ భాషలో ప్రదర్శించింది. ఇటీవలి కాలంలో డెమాస్కస్‌లో అరబ్బీ భాషేతర నాటకాన్ని ప్రదర్శించడం ఇదే మొదటిసారి. అనేక మంది ప్రముఖులతో పాటు మొత్తం 600 మంది యీ నాటకానికి హాజరైనారు. ఈ ఉత్సవానికి సాంస్కృతిక వ్యవహారాల మంత్రి అధ్యక్షత వహించారు. ప్రేక్షకులు తరుచు హర్షధ్వానాలు చేస్తూ యీ నాటకాన్ని శ్రద్ధగా తిలకించారు.

ప్రఖ్యాత పత్రికా రచయిత శ్రీ ఖాసా సుబ్బారావు అస్తమయం

మద్రాసు, జూన్ 16

ప్రఖ్యాత పత్రికా రచయిత, రాజకీయవారపత్రిక "స్వరాజ్య" సంపాదకుడునగు శ్రీ ఖాసా సుబ్బారావు నేటి తెల్లవారుజామున 3-10 లకు చనిపోయారు.

ఈ రోజు మధ్యాహ్నం శ్రీ ఖాసా సుబ్బారావుగారి భౌతిక కాయాన్ని అంత్యక్రియలు జరిపేందుకు శ్మశాన వాటికకు తీసుకుపోబడింది. ఆయన అంతిమ యాత్రలో పాల్గొన్నవారిలో చాలమంది పత్రికా రచయితలు శ్రీ చక్రవర్తుల రాజగోపాలాచారి వున్నారు. శ్రీ సుబ్బారావుగారి అల్లుడు శ్రీ దాసు వామనరావు దహన సంస్కారాలు జరిపారు.

ఆయన వయస్సు 65. గత 15దినాలుగా ఆయన ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతూ వచ్చారు. శ్రీ ఖాసా సుబ్బారావుకు భార్య. ఇద్దరు కుమారైలూ ఉన్నారు.

శ్రీ సుబ్బారావు తన పత్రికా రచనోద్యోగాన్ని అసహాయోద్యమపు దినాలలోనే ప్రారంభించారు. అప్పట్లో స్వర్గీయ ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం స్థాపించిన "స్వరాజ్య" ఆంగ్ల దిన పత్రికలో పనిచేశారు. తరువాత ఆయన బొంబాయిలోని "ఫ్రీ ప్రెస్ జర్నల్" కు, కలకత్తాలోని "ఇండియన్ ఫైనాన్స్" కు, మద్రాసులోని "ఇండియన్ ఎక్స్‌ప్రెస్" కు సంపాదకులుగా పనిచేశారు.

ఆపిమ్మట "స్వతంత్ర" ఆంగ్లదినపత్రికను, దానికితోడుగా తెలుగు స్వతంత్రను కూడా నడిపారు.

ఇటీవలగా ఆయన "స్వరాజ్య" పత్రికను నిర్వహిస్తున్నారు.

శ్రీ అల్లూరి జోహార్లు

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు శ్రీ ఖాసాసుబ్బారావు మృతిపట్ల సంతాప ప్రకటనచేస్తూ ఆయన అస్తమయం జాతికే తీరని నష్టమని ముఖ్యముగా పత్రికా రచనా రంగం పేదవడిందని అన్నారు. సమర్థులైన పత్రికా రచయితలలో శ్రీ సుబ్బారావు ఒకరు. దృఢాభిప్రాయం కలిగిన నిర్భీక వైమగ్నుడు. ప్రజాస్వామ్యవాది అని శ్రీ అల్లూరి అన్నారు.

అమెరికానుంచి గారేజి పనిముట్ల దిగుమతి

దరఖాస్తులకు గడువు పొడిగింపు

న్యూఢిల్లీ, జూన్ 16

యునైటెడ్ స్టేట్స్ అభివృద్ధిఋణ నిధి పరపతి సహాయ పథకం క్రింద గారేజి పనిముట్ల దిగుమతికి దరఖాస్తులు పెట్టుకునేందుకు ఆఖరు తేదిని 1961 జూలై 10వ తేది వరకూ పొడిగించారు. గారేజి పనిముట్ల దిగుమతిదారులూ, పృథుత్వ రవాణా సంస్థల అధికారులూ, బస్సులయజమానులూ, మోటాలు కారుల ఉత్పత్తిదారులూ, వీటికి దరఖాస్తులు పెట్టుకోవచ్చును. ఈ పథకం క్రింద మంజూరు చేయబడిన లైసెన్సులలో యునైటెడ్ స్టేట్స్‌లో తయారైనగారేజి పనిముట్లను మాత్రమే అదికూడా యునైటెడ్ స్టేట్స్ నుంచి మాత్రమే దిగుమతి చేసుకోవాలి.

అల్జీరియాయుద్ధవిరమణ

ఫ్రాన్స్‌చే గడువు పొడిగింపు

ప్యారిస్, జూన్ 16

అల్జీరియాలో స్వయం నిర్ణయంపై నెలరోజులపాటు అమలుపరచదలుచుకున్న యుద్ధవిరమణను ఫ్రాన్స్ ప్రభుత్వం పొడిగించ నిశ్చయించింది.

నెలరోజుల యుద్ధవిరమణ గడువు వచ్చేమంగళవారంతోపూర్తి అవుతుంది.

ప్రత్యేకించి వివాహములకు శుభ కార్యములకు
బనారస్, తారుబన, జంగుల, టిస్సు, చీరెలు
రూ॥ 100 మొదలు, 500 వరకు
తగిన బ్లౌజులు రూ॥ 10 నుంచి 60 వరకు
అన్నిరకముల, పట్టు, శిల్కు, నూలు, చీరెలు లభించును
యెల్లప్పుడు రాగలరని ప్రార్థన

నీలకంఠం సర్వీసులు
సిల్కు చీరెల బట్టల దుకాణం

బాంబుప్రేలి ముగ్గురు దోపిడీ దొంగల మృతి

మరో 4 గురికి గాయాలు

బరంపురం, జూన్ 16

ముర్షిదాబాద్ జిల్లాలోని బెల్దాంగా పోలీస్‌స్టేషన్ అధీనంలోని ఒక గ్రామంలో జూన్ 18న రాత్రి బాంబుప్రేలుడుసంభవించి ఒకదోపిడిదొంగల ముఠాలోని ముగ్గురు సభ్యులు చనిపోయారు, మరో నలుగురు తీవ్రంగా గాయపడినారు.

దోపిడీలలోవాడే నిమిత్తంఒకరహస్య స్థలములో ఈ ముఠాకు చెందిన 16 గురు కలిసి బాంబులు తయారు చేస్తుండగా ఈప్రమాదం సంభవించినది.

మరునాడు పోలీసులు వెళ్లి గాయపడిన వారిని, మరోముగ్గురిని అరెస్టు చేశారు.

గత మే నెలలో నాగార్జున సాగర్ ప్రాజెక్టును 28,[illegible]55 మంది సందర్శించారు.

అధునాతనమైన
బుష్ రేడియోలపై
అదనముగా సెంట్రల్ ఎక్సైజ్ చార్జిలేదు
మరియు సులభమైన వాయిదాలకు లభించును.

* జెపి ఎలక్ట్రోనిక్స్
టెలిఫోన్ ఎక్స్ఛేంజి ఎదుట-69, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్. ఫోన్: 6806.

* వాచ్ ల్యాండ్,
ఆబిడ్‌రోడ్, హైద్రాబాద్.

* విజయ రేడియో ఎలక్ట్రిక్ సర్వీస్,
ఆబిడ్‌రోడ్, హైద్రాబాద్.

* శోభ ఎలక్ట్రోనిక్స్,
చిక్కడపల్లి బస్ స్టాప్ వద్ద, హైద్రాబాద్.

45గురు బదరీ యాత్రీకుల మృతి

లక్నో, జూన్ 15

గడచిన నాల్గురోజుల్లో జరిగిన బస్సు ప్రమాదాల్లో బదరీనాథ్ వెళ్లే యాత్రీకులలో 45 మంది మరణించారని తెలుస్తున్నది.

మొదటి ప్రమాదం చమోలి జిల్లాలోని పిపల్‌కోటికి రెండుమైళ్ళ దూరంలో జరిగింది. బద్రీనాథ్‌కు 29 మంది ప్రయాణీకుల తీసుకొని వెళ్లుతున్న బస్సు కొన్ని వందల అడుగుల క్రిందగల అలక్‌నందానదిలో పడింది. ఈ ప్రమాదంలో బ్రతికి బయటపడ్డవారు బస్సు డ్రైవరు క్లీనరు. వీరు బస్సును చెకప్ చేయడానికి దిగగా ఫ్రంట్ సీటులోగల ప్రయాణీకుడు క్లచ్ కాలుపెట్టాడని దానితో డ్రైవరు బస్సు వెనక్కు స్పీడుగా వెళ్ళి నదిలో పడిందని తెలుస్తున్నది. యాత్రీకుల మృతదేహాలు నదిలో కొట్టుకొని వెళ్లుతుండగా పలువురుచూచారు. బద్రీనాథ్‌కు వెళ్ళిన యు. పి. గవర్నర్ డాక్టర్ రామకృష్ణారావు ఈ ప్రమాద స్థలాన్ని తిలకించారు.

గత ఆదివారం మరో బస్సు ప్రమాదం రుద్రప్రయాగ వద్ద బ్రిడ్జిసమీపములో జరిగి 16గురు యాత్రీకులు మరణించారు. బస్సు 150 అడుగుల లోతుగల గుండంలో పడింది.

కాంగోలో రాజీ సంప్రదింపులు

సమితి చర్యలు సహకరించినవని శ్రీదయాళ్ ఉద్ఘాటన

లండన్, జూన్ 16

కాంగోకు అంతర్జాతీయ వ్యక్తిత్వముందున్నట్లు, అచటివివాదాన్ని అంతర్జాతీయ మైనర్వక దేశములో రాజకీయ రాజీస ంప్రదింపులు జరుగుటకు సమితి కాంగో చర్యలు సహకరించినవని శ్రీ రాజేశ్వర్ దయాళ్ నిన్న యిచట అన్నారు.

ఐక్యరాజ్య సమితి కల్పించుకొన్న కాంగోలో పూర్తిగా అల్లకల్లోలముండేదని ఆయన అన్నారు.

కాంగో సమస్య విషమించుటకు బెల్జియప్రలచట యుండుటే కారణమని, లిమోపాల్డు విల్లో యెవరు అధికారానికివచ్చినా సమితి రాజకీయ ఉద్దేశాలకు సమితిని ఉపయోగించుకో జూచుటే అట్టి రెండవ కారణమని, లుముంబా, మొబుటు, కమీషనర్లు, ప్రెసిడెంట్ కసవుబు యెవరధికారంలో నున్నా సమితి యంత్రాంగాన్ని తమ ప్రయోజనాల కుపయోగించుకొన జూచారని యిచట భారతీయ జర్నలిస్టులు వ గౌరవార్థం యేర్పాటు చేసిన విందులో ప్రసంగిస్తూ శ్రీ దయాళ్ అన్నారు.

సమితి కాంగో చర్యలు సాంకేతిక సహాయంవరకే పరిమితమై యుండేవి. కాని ప్రచ్ఛన్నయుద్ధం దాని నలా యుండనివ్వలేదన్నారు శ్రీదయాళ్. ఈవిధమైన ప్రచ్ఛన్న యుద్ధమునకు కారకమైన శక్తులనుసమితి స్నేహంగా యుంటూనే వ్యతిరేకించింది.

కొన్ని దేశాలు, పత్రికలు తనను విమర్శించుటకు విచారించవలసిన విషయం. మరోవర్గం సమితి ప్రధానకార్యదర్శినే విమర్శించుటకు మొదలుపెట్టాయన్నారాయన.

శ్రీదయాళ్ న్యూయార్కునుండి ఢిల్లీ వెళ్ళుతూ కొన్నిరోజులు యిచట గడుపుటకు వచ్చారు. ఢిల్లీ చేరిన తర్వాత ఆయన కరాచివెళ్లి భారత హైకమీషనర్‌గా అచట తమ బాధ్యతలను స్వీకరిస్తారు.

పాఠ్యగ్రంథాల ప్రచురణ

ఎక్కువ డబ్బు కేటాయింపునకు ప్లానింగ్ కమిషన్ సంకల్పం

న్యూఢిల్లీ, జూన్ 16

విద్యా మంత్రాంగపు పాఠ్య గ్రంథాల ప్రచురణ కార్యక్రమానికై ప్లానింగ్ కమిషన్ మరికొంత ధనాన్ని మంజూరు చేయ ఆలోచిస్తున్నదని ప్లానింగ్ కమిషన్ సభ్యుడు డాక్టరు ఎ. ఎస్. ఖోస్లా తెలిపాడు.

పాఠ్య గ్రంథాల ప్రచురణలో నాణ్యతస్థాయి ఇతర దేశాలతో పోల్చి చూచిన మనవద్ద తక్కువగానే ఉన్నదన్నారు వీరు.

దొంగలచే వర్తకుని కొడుకుఅపహరణ

గ్వాలియర్, జూన్ 13

చాటియా జిల్లాలోని శిరోహా గ్రామంలో దోపిడి దొంగలు ఒక వర్తకుని కొడుకును లేవనెత్తుకొని వెళ్ళారు. 20 వేలు ఇచ్చిన అతని వదలి వేయగలమని తెలిపారట.

ఆ వర్తకుని కొడుకుకు ఈ వారములో వివాహం కావలసి ఉన్నది. చాదాపు అరడజను మంది దొంగలు వర్తకుని కొడుకు పైబడి కండ్లకు గుడ్డకప్పి లేవనెత్తుక వెళ్ళారట.

ప్లవ సం॥ నిజ జ్యేష్ఠ శు॥ చవితి
సా. 6-16 పుష్యమి ఉ. 9-57
ఆ. వ. 12-25 ము: 2-14 వరకు
(శాలివాహన శకము: 27-9-1883)
17-6-1961 శనివారము

"రవి బింబము రాహుప
యిఁ, గవిసినఁ బాసి
న ను దోఁపక యుఁ
దోఁచి యు నుండు
విధమ యజ్ఞానంబున,
య విరతి విరతుల
యధీనుఁ డగు టాత్ము
నకున్."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

17 జూన్ 1961

శనివారము

విద్యా సంస్థలలో ప్రవేశము

నూతన విద్యా సంవత్సరము ప్రారంభమైనది; విద్యా సంస్థలలో ప్రవేశము ఒక పెద్ద సమస్య యైపోయినది. తల్లిదండ్రులకు, విద్యార్థులకు యీ సమస్య యెన్నియో యిబ్బందులను కలుగజేయుచున్నది. కొన్ని ప్రత్యేక విద్యా సంస్థలలో ప్రవేశము బహు దుర్లభముగా నున్నది. ఇందుకు కారణము ఆ సంస్థలలో విద్యా ప్రమాణాలు యితర సంస్థలకన్న మెరుగుగా నుండుటయే. అందుచేత విద్యార్థులు అధిక సంఖ్యలో యీ సంస్థలలో ప్రవేశానికి కృషి జేయుచున్నారు. ఈ యొత్తిడి వలన కొన్ని చిక్కులు కలుగుచున్నవి. ఎందరో విద్యార్థులు తాము కోరిన సంస్థలలో ప్రవేశము దొరకక ఆశాభంగము నొందుచున్నారు. ఈ నెల 12 వ తేదీనాడు కొన్ని విద్యా సంస్థలలో ప్రవేశము దొరకదని నోటీసులు పెట్టబడియుండెను. వేసవి సెలవులలోనే విద్యార్థులు యీ సంస్థలలో తమ స్థానాలను కేటాయించుకొనినట్లు తెలియుచున్నది. ఈ విధముగా హైస్కూలు, మిడిల్ స్కూలు దశలలోనేగాక ప్రైమరీ దశలో గూడ కొన్ని విద్యా సంస్థలలో ప్రవేశము అత్యంత కష్టసాధ్యమై, కొన్ని సందర్భాలలో దుర్లభమై పోవుచున్నది. ప్రభుత్వము యీ సమస్యలను గూర్చి సావధానముగా జాగ్రత్తగా ఆలోచించి, వీనికి పరిష్కార మార్గములను అన్వేషించవలసి యుండును.

ఎనిమిదవ తరగతిలో ఉత్తీర్ణుడైన విద్యార్థికి, తొమ్మిదవ తరగతిలో సహజముగా ప్రవేశము లభించవలసి యుండును. కాని సాధారణముగా అట్లు జరుగుటలేదని తెలియుచున్నది. ఈ ప్రవేశమును పొందుటకు బహు ప్రయాస పడవలసివచ్చుచున్నది. ఉద్యోగము సంపాదించుటకన్న కొన్ని సంస్థలలో ప్రవేశము సంపాదించుట కష్టతరమై పోవుచున్నదని మా మిత్రులొకరు చెప్పినారు. ఈ సందర్భమున మరొకసంగతిగూడ గమనించవలసియున్నది. ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యా ప్రమాణాలను అభివృద్ధి చేయవలసి యుండును. ఈపని సక్రమముగా జరిగినచో, కొన్ని ప్రైవేటు విద్యా సంస్థలమీద ఒత్తిడి చాలవరకు తగ్గగలదు. ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువు సరిగా జరుగదను అభిప్రాయమును తొలగించవలసి యుండును. విద్యాశాఖ డైరెక్టరుమీద యీ సందర్భమున ప్రత్యేక బాధ్యత కలదు. ఈ బాధ్యతను సక్రమముగా సమర్థవంతముగా నిర్వహించవలసియుండును.

కళాశాలలలో ప్రవేశము విషయమై వేరుగా చెప్పవలసిన ఆవశ్యకత లేదు. వైద్య కళాశాలలలో మరియు ఇంజనీయరింగ్ కళాశాలలలో ప్రవేశము బహు కష్టసాధ్యమైన సమస్యయై పోయినది. కడమ వృత్తి కళాశాలలలో గూడ సీట్లు తక్కువగాను, అభ్యర్థుల సంఖ్య హెచ్చుగాను ఉండుట వలన, ప్రత్యేక ప్రయత్నాలు చేయవలసి వచ్చుచున్నది. మార్కులను జూచి ప్రవేశము నిర్ణయించవలెనను ఒక నియమము గావించబడినది. కేవలము మార్కులే యోగ్యతను నిర్ణయించుటకు ప్రధాన ప్రాతిపదిక యైనంత మాత్రాన యీ సమస్య పరిష్కారము కాజాలదు. మార్కులతో పాటు విద్యార్థి వ్యక్తిత్వము మొదలైనవిగూడ వృత్తి కళాశాలలలో ప్రవేశము కొరకు పరిగణించవలసియుండును.

కళాశాలలలో ప్రవేశములు చాలఆలస్యముగా జరుగుచున్నవి. కొన్ని సందర్భాలలో ఆగస్టు, సెప్టెంబరు నెలల వరకు గూడ యీ ప్రవేశాలు కొనసాగుచునేయుండును. తత్‌ఫలితముగా చాలఆలస్యముగా విద్యాబోధన ప్రారంభమగుచున్నది. ఒక సంవత్సరము కొన్ని వృత్తి కళాశాలలలో ప్రవేశము అక్టోబర్ నెల వరకు కొనసాగినట్లు మాకు తెలిసినది. ఈ ప్రవేశ సమస్యలను పరిష్కరించుటకు యింత ఆలస్యము అనవసరము. ఎక్కువలో యెక్కువ 15 వ జూలై వరకు అన్ని కళాశాలలలో ప్రవేశములు పూర్తి కావలసి యుండును. విశ్వవిద్యాలయము యీ విషయమై ప్రత్యేక శ్రద్ధను తీసికొనగలదని ఆశించుచున్నాము. మొదటి టరమ్ పూర్తిగా ప్రవేశపు గొడవలలోముగియ పరిస్థితి యెంత మాత్రము అభిలషణీయము కాజాలదు. నిజానికి మొదటి టరమ్‌లో మిక్కిలి చురుకుగా, సక్రమముగా, విద్యాభ్యాసము కొనసాగవలసి యుండును. కావున విశ్వ విద్యాలయము, కళాశాలలలో ప్రవేశము విషయమై జరుగుచున్న ఆలస్యాలను నివారించుటకు తగు చర్యలను తీసికొనగలదని ఆశించుచున్నాము.

స్టెయిన్‌లెస్ స్టీల్ రేకుల పంపిణీ

కలకత్తా, జూన్ 16

స్టెయిన్‌లెస్ స్టీలు రేకుల దిగుమతిలైసెన్సులు స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రల ఉత్పత్తిదారులకు జారీచేయబడవని ఇనుము, ఉక్కు శాఖ కంట్రోలరు మొన్న విడుదలచేసిన ఒక ప్రకటనలో పేర్కొనబడింది వారు తమ దరఖాస్తులను రాష్ట్ర ప్రభుత్వాల పారిశ్రామిక శాఖల డైరెక్టరులకే సూటిగా పంపుకోవాలి. ఇందుకు ఆఖరు తేది 1961 జూలై 15. అయితే అవసరమని తోస్తే, పారిశ్రామికశాఖలడైరెక్టరులు ఆ గడువును పొడిగించవచ్చును.

ఇనుము, ఉక్కు శాఖ కంట్రోలరు రాష్ట్రాల పారిశ్రామిక శాఖల డైరెక్టరులకు స్టెయిన్‌లెస్ స్టీల్ రేకుల కోటాలను కేటాయించారు. వారే పాత్రల ఉత్పత్తిదారులకు ఆ రేకులను పంపిణీచేసి ప్రభుత్వ వ్యాపార సంస్థకు తెలియజేస్తారు.

అందువల్ల పాత్రల ఉత్పత్తిదారులు స్టెయిన్‌లెస్ స్టీల్ రేకుల కోటాను అభ్యర్థిస్తూ పెట్టుకునే దరఖాస్తులను ఇకపైన ఇనుము' ఉక్కుశాఖ కంట్రోలరుకు పంపనక్కర లేదని కూడా ఆ ప్రకటనలో వుంది.

మళ్లీ నిరాయుధీకరణ చర్చలు

రష్యా-అమెరికాలమధ్య వాషింగ్టన్‌లో వచ్చేవారం ప్రారంభం

న్యూయార్కు, జూన్ 15

రష్యా-అమెరికాల మధ్య నిరాయుధీకరణ సమస్యపై చర్చలు వాషింగ్టన్‌లో వచ్చే వారంలో ప్రారంభమవుతాయని రష్యా నేడిక్కడ ప్రకటించింది.

ఈ చర్చలకు అమెరికా నిరాయుధీకరణ వ్యవహారాల నిపుణుడు జాన్ మెక్లాయి హాజరుకాగలడని అధికార వర్గాలవారు అన్నారు.

వచ్చే సోమవారం జూన్ 19 న యీ నిరాయుధీకరణ చర్చలు ప్రారంభించబడగలవు.

కేవలం నిరాయుధీకరణకు పూనుకుంటామని రష్యా వాగ్దానంచేసినంత మాత్రాన అమెరికా ఒప్పందానికి దిగదని అమెరికా విదేశాంగ మంత్రి డీన్ రస్క్ గతరాత్రి అన్నాడు. అమెరికన్లను మోసగించడంగాని లేదా అమెరికన్‌లను నష్టానికి గురిచేయడంగాని సంభవించే ఎట్టి ఒప్పందానికీ అమెరికా పూనుకోదని అతడు సెనేట్ అప్రాప్రియేషన్స్ ఉపసంఘంలో ప్రసంగిస్తూ ప్రకటించాడు.

వచ్చే వారం ప్రారంభం కానున్న యీ చర్చలలో రష్యాతరపున డిప్యూటి విదేశాంగమంత్రి వలేరిన్ జోరిన్ పాల్గొంటాడు.

టిబెట్టు పిల్లలకు విద్యా సౌకర్యాలు

కేంద్ర సంఘం సమావేశము

న్యూఢిల్లీ, జూన్ 16

టిబెట్టు శాండికీకుల పిల్లల విద్యా వ్యవహారాలను చూస్తున్న కేంద్ర సంఘము సమావేశం ఈనెల ఇక్కడ జరిగింది. కేంద్ర విద్యామంత్రి, ఈ సంఘానికి అధ్యక్షులు అయిన డాక్టరు కె. ఎల్. శ్రీమాలి సమావేశానికి అధ్యక్షత వహించారు.

కేంద్ర సంఘము టిబెట్టు శాండికీకుల పిల్లల విద్యాభ్యాసానికిగల సౌకర్యాలను సమీక్షించి వారి విద్యాభివృద్ధికితీసుకోవలసిన చర్యలను చర్చించింది. సిమ్లా, ధరంశాల, ముస్సోరీ, డార్జిలింగ్‌లలో ఈ పిల్లలకోసము ఏర్పాటు చేయవలసిన పాఠశాలల వ్యవస్థను గురించి వారు చర్చించారు. ఈ పాఠశాలలద్వారా టిబెట్టు శాండికుల పిల్లల స్వంత సంస్కృతిని అభివృద్ధి పరచాలనీ, పాఠశాలలను దీర్ఘకాలిక ప్రాతిపదికపై ఏర్పాటు చేయాలనీ కేంద్ర సంఘం అభిప్రాయపడింది.

ఒక స్వయం పాలితమైన సంస్థ ద్వారా స్కూళ్ళను ఏర్పాటుచేసి నిర్వహించాలని కూడా కేంద్రసంఘం నిర్ణయించింది. ఈ సంస్థ న్యూఢిల్లీలో త్వరలోనే రిజిస్టరు అవుతుందని తెలుస్తున్నది. కేంద్ర విద్యామంత్రి ఈ సంస్థకు అధ్యక్షత వహిస్తారు.

విదేశ వ్యవహారాలు, విద్య, ఆర్థిక మంత్రిత్వశాఖల ప్రతినిధులు దలైలామా ప్రతినిధులిద్దరు సమావేశానికి హాజరైనారు.

గుమస్తా, అక్కౌంటెంట్లకు శిక్షలు

హైద్రాబాద్, జూన్ 16

గుంటూరులోని భారత ప్రభుత్వం తాలూకు సీనియరు మార్కెటింగ్ ఆఫీసరు పొగాకు గ్రేడింగ్ కార్యాలయములోని ఒక లోయరు డివిజను గుమస్తా, ఒక అక్కౌంటెంటు పొగాకు వ్యాపారులు లేక వారి ప్రతినిధులు "అగ్‌మార్క్" కూపనులనిమిత్తము చెల్లించిన రు. 11,500లు భారతప్రభుత్వ కాతాలో జమకడతామన్న నెపంతో అపహరించి అందుకు సంబంధించిన రికార్డులను మాపుచేసినందుకు రు. 5,000లు జరిమానా, రెండేళ్ళ కఠినశిక్ష, జరిమానా చెల్లించకపోతే మరోసంవత్సరము కఠినశిక్ష విధించబడ్డాయి.

కేంద్ర దేశీయాంగమంత్రిత్వశాఖ తాలూకు ప్రత్యేక పోలీసుశాఖ హైదరాబాదు బ్రాంచివారు ఆనేరాన్ని దర్యాప్తు చేశారు.

షోలాపూర్ మున్సిపాలిటీ

షోలాపూర్, జూన్ 16

షోలాపూర్ మున్సిపల్ బోర్డు ఎన్నికలో కాంగ్రెస్ ఖచ్చితమైన మెజారిటీని సాధించినది. ఈ మున్సిపాలిటీ 61 స్థానాలలో కాంగ్రెస్ 39 స్థానాల గెల్చుకున్నది సంయుక్త మహారాష్ట్ర సమితి 55 స్థానాలకు పోటీచేయగా 18 స్థానాలు మాత్రమే గెల్చుకున్నది. ఇది రెండు సంవత్సరాలు ఈ మున్సిపాలిటీలో అధికారములో ఉన్నది.

ఒరిస్సా ఎన్నికలలో ఎదురు తిరిగిన కాంగ్రెసు వారు

ఆరోపణల విచారణకు ఉత్కళ పిసిసి. నిర్ణయం

కటక్, జూన్ 16

ఒరిస్సా మధ్యాంతర ఎన్నికలలో పలువురు కాంగ్రెసు వాదులు కాంగ్రెసు ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేశారన్న ఆరోపణలను విచారించి రెండు నెలల్లోగా నివేదిక సమర్పించడానికై 5 గురు సభ్యులకు మించకుండా ఒక కమిటీని నియమించేందుకు ఉత్కళ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ యీవేళ అధ్యక్షుడు శ్రీ విజయానంద పట్నాయక్‌కు అధికార మిచ్చింది.

ఈ విషయంపై ఉత్కళ పిసిసి. ఒక తీర్మానంచేస్తూ కాంగ్రెసుసంస్థలో పటిష్ఠత, క్రమశిక్షణల నిమిత్తం యీ విచారణకు పూనుకోవడమౌతున్నట్లు పేర్కొన్నది.

మధ్యాంతర ఎన్నికల్లో కాంగ్రెసు అధికార అభ్యర్థులతో పోటీచేసిన కాంగ్రెసు వారిపై ఆరోపణలను విచారించడానికి ఉత్కళ పి. సి. సి. నిర్ణయించిందని శ్రీ విజయానంద పట్నాయక్ విలేఖరులతో అన్నారు.

మాజీ ఒరిస్సా ముఖ్యమంత్రి డా॥ హరేకృష్ణ మెహతాబ్ పైననే ఉత్కళ పి. సి. సి. సమావేశంలో అధికార అభ్యర్థులను వ్యతిరేకించినందుకు నేరుగా ఆరోపణలు కావించబడినదనీ అలాగే శ్రీ నందకిశోరదాస్ (ఎం పి) పైకూడా ఆరోపణలు చేయబడ్డాయనీ శ్రీ విజయానంద పట్నాయక్ వెల్లడించారు. ఆరోపణలలో నిజమని తోచిన వాటిని ఉపసంఘం నివేదిస్తే తగుచర్య తీసుకోడానికై కాంగ్రెసు అధ్యక్షునికి పంపుతామని ఆయన చెప్పారు. డా॥ మెహతాబ్ కాంగ్రెసు కార్యవర్గ సభ్యుడు కాబట్టి ఆయనపై చర్యతీసుకొనే అధికారం పి. సి. సి.కి లేదని శ్రీ పట్నాయక్ స్పష్టపరిచారు.

ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ సభ్యులైన డా॥ మెహతాబ్, శ్రీ నందకిశోర దాస్‌లు నేటి సమావేశానికి హాజరు కాలేదు.

ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ జి. రాజగోపాలన్, పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు నాయకుడు శ్రీ అతుల్యఘోష్‌లు యీ సమావేశానికి ప్రత్యేకాహ్వానంపై హాజరయ్యారు.

గణతంత్ర పరిషత్తు కార్యవర్గము నిన్న భువనేశ్వర్‌లో సమావేశమై యిటీవలి ఒరిస్సా మధ్యాంతర ఎన్నికలలో కాంగ్రెసు పార్టీ అనుచిత, అక్రమ, అన్యాయకరమైన అవినీతి పద్ధతులను అనుసరించిందనీ వాటిని విచారించేందుకు ఒక ఉన్నతాధికార నిష్పాక్షిక న్యాయవిచారణసంఘాన్ని పార్లమెంటు నియమించాలనీ ఒక తీర్మానం చేసింది. 162 కొత్త జీవులకు తోడుగా కాంగ్రెసువారు పలువురు పారిశ్రామిక ప్రముఖులు, కంట్రాక్టర్లు వ్యాపారస్తుల కార్లనుకూడా వాడారనీ ఓట్లుకొన్నారనీ గణతంత్ర పరిషత్తు యీ తీర్మానంలో పేర్కొన్నది.

ఆంధ్రప్రదేశ్ లేబర్ సెమినార్

ఈనెల 17 నుండి 19 వరకు

హైదరాబాదు, జూన్ 16

ఈనెల 17, 18, 19 తేదీలలో జూబ్లీహాలులో ఆంధ్రప్రదేశ్ లేబర్ సెమినార్ జరుగుతుంది. దీనికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేయబడినవి.

కేరళ గవర్నర్ శ్రీ వి. వి. గిరి 17 వ తేదీ ఉదయము 10-30 గంటలకు సెమినార్‌కు ప్రారంభోత్సవము చేస్తారు.

కెన్యానాయకుల్లో భిన్నాభిప్రాయాలు

జోమో కెన్యాట్టాతో చర్చలకు ఉభయపార్టీలవారి ప్రయాణం

నైరోబి, జూన్ 15

కెన్యా ఆఫ్రికన్ డెమోక్రాటిక్ యూనియన్‌కు చెందిన నాయకులు 5 గురు, దానికి విరోధిసంస్థగా ఉన్న కెన్యా ఆఫ్రికన్ నేషనల్ యూనియన్ నాయకులు 5 గురు ఈ వేళ మార్లాన్‌కు బయలుదేరి వెళ్లారు.

వీరు డా॥ జోమో కెన్యాటాతో చర్చలు జరుపుతారు.

మార్లాన్‌లో గృహనిర్బంధంలో ఉంటున్న డా॥ కెన్యాటా వీరిని సంప్రదింపులకై ఆహ్వానించారు.

రాష్ట్ర కాంగ్రెసులో ఉజ్జ్వలమైన ఐకమత్య సూచనలు

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెసు 80 శాతము స్థానాలు గెలిచే అవకాశముందని శ్రీఅల్లూరి

హైద్రాబాద్, జూన్ 16

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు వర్గాల్లో ఐకమత్య సూచనలు ఉజ్జ్వలముగా ఉన్నాయనీ విజయానికిముందు సూచనయే ఐక్యత అనీ యీవేళ రాష్ట్ర పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు విలేఖరులగోష్ఠిలో ప్రకటించారు.

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డి ఆంధ్రప్రదేశ్ పర్యటనలో వెంట ఉండి శ్రీసత్యనారాయణరాజు నగరానికి తిరిగి వచ్చారు. ఈ పర్యటనలో కాంగ్రెసు ప్రముఖులు, కార్యకర్తలు, సానుభూతిపరులు సమావేశాలకు అధిక సంఖ్యలో హాజరై పర్యటనను విజయవంతము చేయడములో తోడ్పడ్డారని శ్రీ అల్లూరి పేర్కొన్నారు.

కాంగ్రెసు కార్యకర్తలందరూ ఐకమత్యముతో పనిచేస్తే 1962 ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమందు కాంగ్రెస్ 80 శాతము విజయము సాధించగలదని శ్రీఅల్లూరి అభిప్రాయము వెల్లడించారు. ఇటువంటి విజయానికి సమైక్యత ఒక పరతువంటిదని శ్రీఅల్లూరి అన్నారు. ఐక్యతకుగల సూచనలు ఉజ్జ్వలముగా ఉన్నాయనికూడా అన్నారు.

ప్రస్తుతము కాంగ్రెసులో కనిపిస్తున్న అనైక్యత అగ్రస్థాయిలో ఉన్న విభేదాలవల్ల తయారైనది. కాని సంస్థలో ఐక్యత దిగువనుండి కార్యకర్తలనుండి సాధించేది. ఒరిస్సాలో కాంగ్రెసు విజయంతో ఆంధ్ర దేశ్‌లోని కాంగ్రెస్ కార్యకర్తలు సంతృప్తి వహించి బేఫర్వాగా ఉండరాదు అని శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు అన్నారు.

భువనగిరిలో 19, 20, 21 తేదీల్లో జరుగనున్న ప్రదేశ్ కాంగ్రెసు రాజకీయ మహాసభలు కాంగ్రెసుపార్టీ ప్రచార కార్యక్రమ భాగమేనని శ్రీ అల్లూరి ప్రస్తావించారు.

ఇతర రాజకీయ పక్షాలు కాంగ్రెసులోని విభేదాలు ఆధారముగా లాభము పొందాలని ప్రయత్నించడానిని కాంగ్రెసు కార్యకర్తలు నిరోధించడము అత్యవసరమనీ పటిష్ఠమైన కాంగ్రెసు సంస్థ నిర్మింపబడితేనే అది సాధ్యమనీ శ్రీ అల్లూరి అన్నారు. కాంగ్రెసు సభ్యత్వ ఉద్యమము సాగించాలని కూడా ఆయన కోరారు

రాష్ట్రములోని మరో మూడు జిల్లాల్లో కాంగ్రెసు అధ్యక్షులు ఇంకా పర్యటించాలి. ఆ పర్యటనలో తానూ ఉంటాననీ కొన్ని చోట్లనైనా ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య చేరవచ్చునని శ్రీఅల్లూరి ప్రస్తావించారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయము ఉపాధ్యక్షులుగా నియమింపబడిన డాక్టరు ఎ ఎల్. నారాయణకు శ్రీ అల్లూరి నేడు అభినందనలు అందజేశారు.

నదీజలాల వివాదం

కృష్ణాగోదావరి నదీజలాల వివాదము ఎన్నికల సమస్య కావింపబడదని ఒక ప్రశ్నకు జవాబిస్తూ శ్రీసత్యనారాయణరాజు అన్నారు.

నదీజలాల సమస్య ఎన్నికల సమస్య కాజాలదు. అది జాతీయ సమస్య. మనము ప్రాంతీయ భావాలతోగాని, సంకుచిత తత్వముతోగాని ప్రవర్తించడము లేదని యీవరకే స్పష్టముచేసి ఉన్నాము అని కూడా శ్రీ అల్లూరి స్పష్టపరిచారు. 1951 ఒప్పందము అప్పటి నిపుణులు సాంకేతిక విశేషాలన్నింటినీ లెక్కకట్టి తద్వారా తేల్చిన అంశాలు ఆధారముగా కుదిరినదే, అంతేగాని భాషా రాష్ట్రాల ఏర్పాటు దృష్ట్యా ఏర్పడినదికాదు. కాబట్టి ఆ ఒప్పందానికి భాషావాదతత్వము అంటకట్టడము న్యాయముకాదని శ్రీఅల్లూరి అన్నారు.

నెహ్రూతో ఇంటర్వ్యూ

నదీజలాల విషయమై శ్రీఅల్లూరి సత్యనారాయణరాజు ఈనెల ప్రారంభములో భారతప్రధాని శ్రీ నెహ్రూను కలిసి మాట్లాడారు. ఆ సందర్భముగా శ్రీ నెహ్రూ చాలసానుభూతిని వ్యక్తపరిచారనీ ఆ ఇంటర్వ్యూతో తాను ఎంతో సంతృప్తి చెందాననీ శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు నేడు వెల్లడించారు.

1951 ఒప్పందాన్ని మన్నించాలనీ ఇందుకు కేంద్రము దృఢముగా ప్రవర్తించాలనీ కూడా శ్రీ అల్లూరి పునరభ్యర్థించారు.

ఇటువంటి ఒప్పందాలు మన్నించబడగలవని తన రాష్ట్ర పర్యటనలో కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఎస్. సంజీవరెడ్డి ఒకసారి తన ప్రసంగములో స్పష్టము చేసినందుకు తాను ఎంతో సంతోషపడ్డాననికూడా శ్రీ సత్యనారాయణరాజు ప్రకటించారు.

ఇండియావ్యవసాయాభివృద్ధికి అమెరికా సహాయం

భారత ఆహారమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ ప్రశంస

న్యూయార్కు, జూన్ 16

ఇండియా అభివృద్ధికి అమెరికా సహాయం చాల హెచ్చుగా తోడ్పడిందని భారత ఆహార వ్యవసాయమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ ఇక్కడ అన్నారు. ఇక్కడి ఓవర్‌సీస్ ప్రెస్ క్లబ్‌లో మంగళవారంనాడు సాయంత్రము జరిగిన ఒక పత్రికా గోష్ఠిలో ఆయన మాట్లాడుతూ, ముఖ్యముగా అమెరికన్ సాంకేతికనిపుణులు తెలియజేసిన ఉత్తమవ్యవసాయ విధానాలను ఆచరణలో పెట్టటంవలననే ఈనాడు ఇండియా 10 లక్షల టన్నులకు పైగా చక్కెర అదనముగా ఉత్పత్తి చేయగలిగిందని శ్రీ పాటిల్ అన్నారు.

ఇండియాలో చెరుకు పంట వేసే విస్తీర్ణం తగ్గించి దానిని వేరే పంటలకు వినియోగిస్తున్నామని శ్రీపాటిల్ చెప్పారు.

భారత దేశానికి నాలుగేళ్ళలో కోటి 70 లక్షల టన్నుల గోధుమ, బియ్యం అమెరికా సరఫరా చేసేటందుకు 1960 లో జరిగిన ఒప్పందం ఇంతవరకు భారతదేశం చేసుకున్న ఒప్పందాలన్నిటిలోనికి బ్రహ్మాండమైనది, విజయవంతమైనది అని శ్రీ పాటిల్ వర్ణించారు.

ఆ ఒప్పందము మూలముగా "మా దేశములో వ్యవసాయాన్ని సుస్థిర శాస్త్రీయ పద్ధతుల్లో కొనసాగించవీలయింది" అని అన్నారాయన.

ప్రపంచ మార్కెట్ ధరకంటే ఎక్కువకు భారతదేశమునుంచి 2,75,000 టన్నుల చక్కెరను కొనటానికి అమెరికా తనంతట తానే ముందుకువచ్చి ఒప్పుకున్నదనీ, ఇందుకు భారతప్రభుత్వము ఎంతో కృతజ్ఞత తెలుపుతున్నదనీ, అమెరికా కోరే ఎడల మరింత ఎక్కువగా చక్కెరను భారతదేశము సరఫరా చేయగలదని చెప్పటానికే తాను అమెరికా వచ్చాననీ, శ్రీ పాటిల్ చెప్పారు.

వాషింగ్‌టన్‌లో అమెరికన్ అధికారులతో తాను జరిపిన సంభాషణలను గురించి వ్యాఖ్యానిస్తూ అమెరికా రాజధాని నగరములో అనేక విషయాలను గురించి చర్చించామనీ, అన్నిటిలోకీ ప్రపంచ భద్రత విషయం ప్రాముఖ్యం వహించిందనీ ఆయన చెప్పారు.

శ్రీ పాటిల్ అమెరికాలో 2 వారాలపాటు పర్యటించి జూన్ 19వ తేదీన నాలుగు దక్షిణ అమెరికన్ దేశాలు, అర్జెంటీనా, బ్రెజిల్, పెరు, ఈక్వెడార్ లను-అధ్యక్షుల ఆహ్వానాలమీద దర్శించటానికి వెళ్తారు.

ఉపాధ్యాయులకు ఆరోగ్యవిద్యా శిక్షణ

హైదరాబాదు, జూన్ 16

పాఠశాల ఆరోగ్య విద్యా సంఘం తొలి సమావేశం, విద్యాశాఖ డైరెక్టరు డా॥ ఎస్. రామలాల్ అధ్యక్షతన ఈనెల 9వ తేదీన జరిగింది. ఈ సంఘం సభ్యులైన ప్రజారోగ్యశాఖ డైరెక్టర్ అసిస్టెంట్ డైరెక్టరు, విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టరు, ఉపాధ్యాయుల సంఘ అధ్యక్షుడు, సంఘం కార్యదర్శిగా వ్యవహరిస్తూ ఆరోగ్య విద్యకు సంబంధించిన ప్రజారోగ్యశాఖ అసిస్టెంటు డైరెక్టరు సమావేశానికి హాజరైనారు.

అధ్యక్షుడు సమావేశాన్ని లాంఛనముగా ప్రారంభించిన తర్వాత ప్రజారోగ్యశాఖ డైరెక్టరు సంఘము యొక్క లక్ష్యాలను వివరించారు. ప్రజారోగ్యశాఖ డైరెక్టరుచే నిర్వహింపబడే పాఠశాలల ఆరోగ్య పర్యేక్షణలను గురించి యీ సమావేశంలో సాధారణ చర్చలు జరిగాయి. పాఠశాలల పిల్లలకు పాలు పంచే కార్యక్రమాన్ని విస్తరించే విషయంలో కూడా యీ సమావేశంలో చర్చలు జరిగాయి. రాష్ట్రంలో ప్రస్తుతం వివిధ పాఠశాలలలో అమలు పరచబడుతున్న మధ్యాహ్న భోజన పథకంలో ఒక భాగంగా పాల పంపిణీ కార్యక్రమాన్ని చేర్చవలసిన ఆవశ్యకతను విద్యాశాఖ డైరెక్టరు నొక్కిచెప్పారు.

ఈ సమావేశంలో ప్రజారోగ్యశాఖ డైరెక్టోరేటు, ఆరోగ్య విద్యాబ్యూరో అధ్యక్షుడు పాఠశాల ఉపాధ్యాయులకోసం ఆరోగ్య



Jaec-"Aturia"

Electrical Submersible Pumps

అయెక్ "అటోరియా"

విద్యుత్ జలాంతర పంపులు

350 అడుగుల లోతు నుండి కూడా నీటిని తోడుటకు రూపొందించబడినవి

వ్యవసాయ, పారిశ్రామిక, గృహోపయోగములకు తగినవి

సేల్స్ & సర్వీస్:-

ఐ. ఏ. ఇ. సి. (హైదరాబాద్) లిమిటెడ్,

గన్‌ఫౌండ్రి, హైదరాబాద్

బ్రాంచ్:-

5-1-38, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్



సెంట్రల్ రైల్వే

టెండర్ నోటీసు

డివిజనల్ సూపరింటెండెంట్ (ఇంజనీరింగ్) సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్ వారు 1-4-1961 నుండి 31-3-1962 వరకు సాంవత్సరిక సెక్షనల్ కంట్రాక్టులకు 5-7-1961 మధ్యాహ్నం 13-0 గం. అందునట్లు సీల్డు టెండర్లు కోరుచున్నారు.

(1) రిపేర్లు మెయింటినెన్స్, నూతన పనులకు ప్రతిదానికి రు. 50,000/- ఖరీదు వరకు.

(2) దిగువ విషయములలో ఒకసారికి రు. 5000/- లకు మించని ఖరీదు గల రిపేర్లకు కోరబడిన చిన్న మొత్తములలో వస్తువుల సప్లయి చేయుట:-

క్రమ సంఖ్య	జోన్ ప్రాంతము	జరిపే అండర్ టేకింగ్	డిపాజిట్	సప్లయి చేయవలసిన అండర్ టేకింగ్	డిపాజిట్
	ఈస్టర్న్ డివిజన్				
1.	కాజీపేటనుండి డోర్నకల్ కాజీపేట, డోర్నకల్ మినహాయించి	రు. 90,000/-	రు. 2,800/-	రు. 45,000/-	రు. 1,100/-
2.	డోర్నకల్ నుండి భద్రాచలంరోడ్ మరియు సింగరేణి కాలరీస్ - డోర్నకల్ మినహాయించి	రు. 1,55,000/-	రు. 3,900/-	రు. 98 900/-	రు. 950/-
3.	బెల్లంపల్లి నుండి బల్హార్షా- బెల్లంపల్లి, బల్హార్షా మినహాయించి	రు. 2,57,000/-	రు. 6,500/-	రు. 22,000/-	రు. 6 0/-

ఇతర వివరములు: ప్రతిది రు 2/- (రెండు రూపాయలు) ఖరీదుగల టెండరుఫారములు, డివిజనల్ సూపరింటెండెంట్ (ఇంజనీరింగ్) సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్ నుండి 4-7-1961 మధ్యాహ్నం రు. 13-0 గం॥ వరకు పొందవచ్చును.

నేడే చూడండి

మా మకు తగ్గ అల్లుడు

(తెలుగు)

తా॥ రేలంగి, సావిత్రి, గిరిజ ఎస్. వి. రంగారావు.

జగత్

హైదరాబాద్.

ఆటలు: 2-45, 6-0 మరియు 9-30

12 వ సంయుక్త వారము

శ్రీకాంత్ ప్రొడక్షన్స్

సతీసులోచన

(ఆంధ్రజిత్)

అంజలీదేవి, ఎన్. టి. రామారావు, రంగారావు, రమణారెడ్డి, చలం.

సాగర్ అలంకార్

హైదరాబాద్. 3 ఆటలు: 2-30, 6-0, 9-30.

సికింద్రాబాద్. 3 ఆటలు: 3-0, 6-15, 9-30.

మరియు రామా- వరంగల్.

—విజయ విడుదల.

ఆకాశవాణి

హైదరాబాదు-ఎ

ఆదివారం, జూన్ 18

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-40 భక్తి రంజని, 7-00 తె-వా, 7-15 అమరవాణి, సంస్కృత కార్యక్రమము, 7-30 మీరా ఉదయవర్ : ఖయాల్ విభాస్, 7-45 సంగీత శిక్షణ, 8-00 అం- వా, 8-15 హిం- వా, 8-30 ఇండియన్ మార్స్‌ట్యూన్స్, 8-35 సుబద్ధ సంగీత్, 8-45 పిల్లలకుపాటలు, 9-00 "బచ్పాంకేలియే" పిల్లలకు, 9 30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 చిత్ర జగత్, 1-00 రంగవల్లి, 1-45 విరామ సంగీత్, 1-50 తె-వా, 2-00 ప్రాదేశిక్ సుగమ్ సంగీతం, 2-10 ఉ-వా, 2-20 బాలవినోదం, పిల్లల కార్యక్రమము, 3-00 విజయవాడ వలె, 4-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 నగరవాణి, శశిరేఖా పరిణయం, కూచిపూడి యక్షగానం (మొదటి భాగం), రచన: వల్లభనేని చౌదరి, 7-00 తె-వా, 7-15 కన్నడ శ్రోతలకు, 7-30 నాటిక (హిందీ), 8-00 చిత్రసీమ, 8-30 మీరా ఉదయవర్ : ఖయాల్ జయత్ కల్యాణ్, 9-00 అం-వా, 9-15 ఉ.వా, 9-30 ఆంగ్ల కార్యక్రమము, 9-45 మల్లమదేవి అప్పగింతలు, బొబ్బిలి నాటక ఘట్టం, 10-00 మీరా ఉదయవర్ ఖయాల్ బిహార్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 8-45 టి. ఎస్. చంద్రశేఖరన్ : వేణువు, 9-30 ప్రసార సమాప్తి.

42.02 మీ [7140 కిలోసై]

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-10 శాస్త్రీయ సంగీతం, 2-20 హైదరాబాద్ ఎ వలె, 4-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె. వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 టి. ఎస్. చంద్రశేఖరన్ : వేణువు, 8-00 హైదరాబాద్ ఎ వలె, 8-45 రాగలక్షణం : ముఖారి, ఉదాహరణాత్మక ప్రసంగం, 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 అమరవాణి, 7-30 త్యాగరాజ కృతి సమామ్నాయం, 7-45 సంగీత శిక్షణ 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 పాలవెల్లి, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 డి. పాండురంగరాజు: వయొలిన్, 1-00 లేగమ్ అఖ్తార్, 1-30 గీతమంజరి, 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

3-00 ప్రశాస్తుర్యము, రంగస్థల నాటకము, రచన : వేదంవేంకటరాయశాస్త్రి, 4-00 ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె. వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 ఉభయ కుశలోపరి, 7-45 లలిత సంగీతం, 8-00 షేక్ మదీనా సాహెబ్, 9-00 అం-వా, 9 15 లలిత సంగీతం, 9-30 ఢిల్లి నుండిరిలే, 9-45 మల్లమదేవి అప్పగింతలు, బొబ్బిలి నాటకం నుండి ఒక ఘట్టం, రచన : వేదం వేంకటరాయశాస్త్రి, 10-00 డి. పాండురంగరాజు : వయొలిన్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ఆగస్టు మాసాంతానికి అభ్యర్థుల జాబితాల తయ్యారీ

పి. సి. సి. లకు ఎ. ఐ. సి. సి. ఆదేశం

న్యూఢిల్లీ, జూన్ 15

గత ఎన్నికలలో కాంగ్రెసు ఓటోయిన నియోజకవర్గాలనుండి పార్టీ అభ్యర్థుల్ని నిర్ణయించడానికిగాను జాబితాల్ని యీ నెలాఖరుకు అందజేయాల్సిందిగా ఆలిండియా కాంగ్రెసు కమిటీ నుండి పి సి సి. లకు ఆదేశాలు పంపబడ్డాయి.

కేంద్ర ఎన్నికల కమిటీ వారు యీ జాబితాల్ని జులైలో పరిశీలిస్తారు. ఎంపికను పూర్తిచేసి అభ్యర్థుల పేర్లు ఆగస్టులో ప్రకటింపబడుతాయి.

మిగిలిన నియోజకవర్గాలకుకూడా ఆగస్టు మాసాంతంలోగా అభ్యర్థుల జాబితాల్ని సిద్ధపరచి పంపాల్సిందిగా పి. సి. సి. లకు ఎ. ఐ. సి. సి. ఆదేశం పంపింది ఈ జాబితాలు సెప్టెంబరులో లేదా అక్టోబరులో పరిశీలింపబడుతాయి. ఈ అభ్యర్థుల నిర్ణయంలో దుర్గాపూర్ ఎ ఐ. సి సి. సమావేశములో కావించబడిన అనధికారతీర్మానపు అంశాలుదృష్టితోఉంచుకోవాలని కూడా ఆదేశం యివ్వబడినట్లు తెలుస్తున్నది.

అక్టోబరు 4, 5, 6 తేదీల్లో మధురలో జరిగే ఎ. ఐ సి. సి. సమావేశాలలో కాంగ్రెసు ఎన్నికల ప్రణాళిక ఆమోదింపబడుతుంది.

వరంగల్‌లో ప్రాథమిక విద్యావారం

జూన్ 17 నుండి జరుపుటకు నిర్ణయం

వరంగల్, జూన్ 16

వరంగల్ జిల్లా ప్రాథమిక విద్యా విషయక కమిటీ గత రోజు వరంగల్ జిల్లా కలెక్టర్ శ్రీ మొహిసిన్ బిన్ షబ్బీరుగారి అధ్యక్షతలో సమావేశమైనది. ఈ సమావేశం ప్రాథమిక విద్యావారమును జూన్ 17 నుండి 23 వరకు జరుపుటకు నిర్ణయించింది. నిర్బంధ ప్రాథమిక విద్యా ప్రణాళిక క్రింద ఈ జిల్లాలో ఇంతవరకు వచ్చిన 10 వేలు కాక ఇంకా వదిహేనువేల మంది విద్యార్థులు ప్రాథమిక పాఠశాలలలో చేరవలసియున్నారని కమిటీ కార్యదర్శి తెల్పారు.

జిల్లా పరిషత్తు పంచాయతి సమితులకు కావలసిన ఆదేశాలు యీ విషయంలో ఇవ్వబడినవని కలెక్టర్ తెల్పారు కూడా. ఈ వారమును విజయవంతముగా జరుపుటకు చర్యలు గైకొనాలని అధికారులందరినీ కోరామని ఆయన తెలిపారు. (మా.వి.)

ఉత్పత్తి ప్రణాళిక, కంట్రోలు కోర్సు

హైదరాబాద్, జూన్ 16

ఆల్విన్ మెటల్ వర్క్స్ (సనత్ నగర్) క్లబ్ హాలులో జూన్ 28నుండి నాలుగువారాలపాటు ఉత్పత్తి ప్రణాళిక, కంట్రోలు కోర్సును ఆంధ్రప్రదేశ్ ఉత్పత్తిసంఘము న్యూఢిల్లీ జాతీయ ఉత్పత్తిసంఘసహాయముతో నిర్వహిస్తుంది. శిక్షణ పొంద గోరు క్లబ్ సభ్యులకు రు. 75 లు, మెంబర్లు కాని వారికి రు. 100 లు ఫీజు ఉంటుంది. ఈ శిక్షణ నిర్వాహకులుగా జాతీయ ఉత్పత్తిసంఘ ప్రాంతీయ డైరెక్టర్ శ్రీ ఎస్. రామలింగం వ్యవహరిస్తారు శిక్షణ పొందదలిచినవారు ఆంధ్రప్రదేశ్ ఉత్పత్తి సంఘమునుండి పూర్తి వివరాలను పొందవచ్చును.

రాజకీయ మహాసభలకు ప్రయాణపు ఏర్పాట్లను గురించి ఒక విజ్ఞప్తి

భువనగిరి, జూన్ 16

ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు ద్వితీయ రాజకీయ మహాసభల సందర్భంగా సభానిర్వహణ ఉపసంఘాధ్యక్షులు శ్రీ ఆనిరెడ్డి రంగారెడ్డి ఈక్రింది ప్రకటన చేయుచున్నారు:

"రాజకీయ మహాసభలు భువనగిరిలో ఈనెల 19, 20, 21 తేదీలలో జరుగనున్న సందర్భమున వందలాది కార్యకర్తలు లేఖలు వ్రాయుచున్నందులకు సంతసము. ఆహ్వాన సంఘము వేలసంఖ్యలో సభలలో పాల్గొన ఉత్సహించు కాంగ్రెసు కార్యకర్తలు సానుభూతిపరులు, వీరందరికి ప్రత్యేక ప్రయాణ సౌకర్యములు చేయుట దుర్లభము. ఆయాతాలూకా మరియు మండలాల అధ్యక్షులే ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రయాణ ఏర్పాట్లు చేసికొని కనీసము లక్ష ప్రజానీకమును బైటి తాలూకాలనుండి భువనగిరిలో సమీకరించు బాధ్యత తీసుకొనప్రార్థన. కాంగ్రెసు కార్యకర్తలందరు కార్యదీక్షాపరులయి సభలను దిగ్విజయము చేయ కోరబడుచున్నారు".

నెల్లూరు జిల్లాలో విద్యావారం

జూన్ 17 నుంచి ప్రారంభం

నెల్లూరు జూన్ 13

నెల్లూరు జిల్లా విశ్వ జనీన ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యాసంఘం ఈ నెల 12 వతేదీన సాయంత్రం ఇక్కడ జిల్లా కలెక్టర్ శ్రీ జి.వి. రామకృష్ణ అధ్యక్షతన సమావేశమై యినెల 17 నుంచి 23 వరకు ప్రాథమిక విద్యా వారాన్ని నిర్వహించుటకు నిశ్చయించింది. జిల్లా పరిషత్తు కార్యదర్శి సూచనపై ఈ క్రింది కార్యక్రమాన్ని నెల్లూరుజిల్లా విద్యాశాఖాధికారి రూపొందించారు:

ఈ కార్యక్రమము జరిగే రోజులలో విద్యార్థుల ఊరేగింపులు, బహిరంగసభలు భారీయెత్తున జరిపి వాని ద్వారా ఈకొత్త విద్యాపథకము యొక్క ప్రాముఖ్యమును ప్రచారంలోనికి తీసుకురావాలని సంకల్పించబడినది. బడికివెళ్ళే యీడుగల పిల్లల పేర్లు నమోదు చేయుటకు యింకా విద్యా సంస్థలను మరమ్మతు చేయుచేయుటకు మధ్యాహ్న భోజన వసతులు కల్పించుటకు, అవసరమయ్యే ధనాన్ని సేకరించుటకు యింటింటికి తిరిగి విరాళాలు సేకరించటము ఈ ఉత్సవ దినాలలో నిర్వహించబడుతుంది. బహిరంగ సభలతో పాటు విద్యావిషయక నాటికలు, నాటకాలు, ప్రదర్శించబడతాయి.

ఈ జిల్లా సంఘంలో పంచాయతీ సమితులకు చెందిన సభ్యులు, జిల్లా విద్యాశాఖాధికారులు, స్థానిక రీజినల్ డివిజనల్ ఆఫీసర్ జిల్లా పంచాయతీ అధికారి సభ్యత్వాన్ని కలిగి వున్నారు.

కొత్త విద్యాపథకం నిర్విఘ్నంగా అమలు జరుపుటకు నిర్దేశించబడిన కార్యక్రమాలలో పాల్గొనవలసిందని యూత్ క్లబ్బులు, మహిళా మండలులను, ఉపాధ్యాయసంఘాలను అభ్యర్థిస్తూ వాటికి చెందిన సభ్యులను యీ సంఘంలో చేర్చుకొనుటకు సమావేశములో నిర్ణయం తీసుకోబడింది. ఈ పథకం అమలుకు సంబంధించిన కార్యక్రమాలలో పాల్గొని తృప్తికరముగా కృషిచేసిన సంస్థలను, వ్యక్తులను ఉచిత రీతిని సత్కరించాలని సమావేశంలో సూచన చేయబడింది.

విద్యార్థుల బస్‌పాసుల పునరుద్ధరణ

హైదరాబాదు, జూన్ 16

మూడు రోజులలో విద్యార్థులు తమ బస్సు పాస్‌లను పునరుద్ధరించుకోవటంగాని లేదా వాటికొరకు లోగడ చెల్లించిన ధరావత్తు సొమ్ము తీసుకొనటంగాని చేయాలని రోడ్ రవాణాసంస్థప్రధాననిర్వహణోద్యోగి చేసిన ప్రకటనలో పేర్కొనబడినది.

కన్సెషన్ రేట్లుగల బస్ పాసులతో ప్రయాణంచేసే విద్యార్థులు వాటి పునరుద్ధరించుటకు లేదా వాటికొరకు మెమొకపెట్టిన డిపాజిట్లను వాపస్ తీసుకొనుటకు పాస్‌లను ఆర్ టి సి. కార్యాలయానికి నిర్ణీత గడువులోపల అందచేయాలని ఆ విధముగా చేయటం జరిగితే డిపాజిట్లు తిరిగి యివ్వడానికి పాస్‌లు పునరుద్ధరించడానికిపీలేర్పడగలదనిప్రకటనలో తెలుపబడినది. గడువులోపల పాస్‌లను ఆర్. టి. సి. కార్యాలయానికి పంపలేని వారు యీ సందర్భములో యెలాంటియిబ్బందిపడకుండా ఆయా డివిజన్లకు చెందిన డివిజనల్ కంట్రోలర్లను కలుసుకొని వారి సహాయము పేర్కొంచవచ్చునని దానిలో సలహా ఇవ్వబడినది,

ఆటోమేటిక్ టైపు సెట్టింగ్ మిషన్

కనిపెట్టబడినటుల టాస్ వార్తా సంస్థ వెల్లడి

మాస్కో, జూన్ 16

హిందీ, బెంగాలీ, మరాఠీ, ఉర్దూ పర్షియన్ పుష్తు అరబ్ తదితర ఏషియంటల్ భాషలలోనైనా 45 వేల అక్షరాల టైపును ఏడుగంటలలోగా అమర్చగల ఆటోమేటిక్ మెషిన్ లెనిన్‌గ్రాడ్ ప్రింటెడ్ మెషినరీ కర్మాగారములో కనుగొనబడినటుల టాస్ వార్తా సంస్థ ప్రకటించినది.

కోసినది వరదలు

పాట్నా, జూన్ 16

గతవారము రోజులుగా కోసినది క్యాచ్‌మెంట్ ప్రాంతములో భారీ వర్షాలు కురియడమువల్ల ఈ నదికి తూర్పు పశ్చిమ ఒడ్డులలోకల వందగ్రామాలు వరదలమయమైనవని తెలుస్తున్నది.

వాణిజ్య వ్యాపారాలు

మెర్స్ కల్వ సూర్యనారాయణ

ఉస్మాన్‌గంజ్ కమిషన్ ఏజంటు

ఫోన్ నెం. 4412

హైదరాబాద్, జూన్ 16

(క్వింటల్ ధరలు)

క్వింటల్ అంటే 100 కిలోగ్రాములు	
పాలకుర్కులు బియ్యం	58-00 61-50
గుజ్జులు ,,	61 00 63-50
నెం 19 నెంబర్లు	58-00 63-00
దొడ్డు బియ్యం	54-50 56 50
గర్కలు	54-00 57.00
నానకశాలు	61-00 63 00
బంగారుతీగెలు	63-50 65 20
గొట్టెబియ్యం	52 00 53 50
24 నెంబర్లు	64-00 66 50
ఎస్. కె. కె. బియ్యం	64 00 66.00
కొత్తసాంబర్లు	67-00 74-00
పాతసాంబర్లు	68-00 77 00
కుసుమబియ్యం	61-50 62-50
పచ్చజొన్నలు	84.00 86-00
చట్టిజొన్నలు	82-00 86-00
తెల్లజొన్నలు	38-00 40-50
పసుపు	112-00 118-00
కందులు పెద్దవి	43-00 44-50
కందులు చిన్నవి	86.00 89-00
మినుములు	55-00 59-00
సెనగలు	45-00 47-50
పెసలు	58-00 60-00
పులవలు	86-00 87-00
బెల్లం	23-00 46-00
మిరపకాయలు	100-00 141-00
చింతపండు	70-00 95-00
వుల్లిగడ్డ	12.00 17-40
యెల్లిగడ్డ	45-00 75-00
తెల్ల నువ్వులు	128-00 145-00
ఆముదాలు	66-50 67-00
ధనియాలు	84.00 91-00
కుసుమలు	51-00 55-50
యిలాతిపల్కు-పెద్దది	114-00 117-00
యిలాతిపల్కు సం॥18	82-00 90-50
బస్ సిగోధుమలు	55-00 61-00
శర్బతి గోధుమలు	48-00 54-00
పత్తిగింజలు	33-00 37-50
కందిపప్పు	58-00 60-00
కందిపప్పు చిన్నది	52-00 53-50
సెనగపప్పు	50-00 56-00
మినుపపప్పు	75-00 77-00
పెసరపప్పు	74-00 77-00
వల్కునూనె 10 కిలో	21-62 21-75
కల్నిపిండి	26-00 26-12
అనుములు	84-00 41-00

ఈ ప్రకారము యీరోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టిన సరుకులుప పవచ్చును తెప్పించుకోవచ్చును.

కొత్త వైమానిక ఇంజనీరింగ్ కేంద్రంలో ముగ్గురు భారతీయులకు శిక్షణ

లండన్, జూన్ 16

గాట్విక్ విమానాశ్రయంలోఏర్పాటయిన రెబీ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ కేంద్రంలో పనిచేస్తున్న సాంకేతిక నిపుణులలో ముగ్గురు భారతీయ రేడియో నిపుణులు కూడా ఉన్నారు విమానాల భద్రతకు సంబంధించిన పరికరాల విషయమై కృషిచేస్తుంది యీ కొత్త ఇంజనీరింగ్ కేంద్రము. 270 మంది ఇందులో పనిచేస్తారు. దీనినిర్మాణానికి 850 వేల పౌనులు ఖర్చయింది

యజ్ఞపశుబలి నిరోధ సమితి

జడ్చర్ల, జూన్ 15

శ్రీ జీతామహా నివాసమునందు శ్రీ మంగళ దేవుశాస్త్రి అధ్యక్షతన స్థానిక ఆర్యసమాజ ప్రముఖులు సమావేశమై యజ్ఞ పశుబలి నిరోధ సమితి ఏర్పాటు చేశారు. దిగువ సభ్యులు ఎన్నుకోబడిరి:

గుబ్బా విశ్వనాథం ప్రధాన్, చేవర్తి నాగయ్య ఉపప్రధాన్, పి మాణిక్యంగుప్త మంత్రి, డి. కె. రాజ్‌పుత్ ఉపమంత్రి, బక్కా రాంకోటి కోశాధిపతి, కె.వి. రెడ్డి కన్వీనర్.

కమిటీ 29 వ తేదీ సోమవారము నాడు మార్సాల గ్రామములో జరుగబోవు పశుబలి యజ్ఞమును ఆపుటకు సర్వశక్తులను ఉపయోగించుటకు తీర్మానించినదికూడా.

వెండి బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య సిద్ధంబర్ బజారు ఫోన్ నెం. 4690.

హైదరాబాదు, జూన్ 13

బంగారము	140-00
ఆభరణ తీపులు	141-25
నవరత్న	95-00
వెండి 100 తు.	284-00
సిల్వర	2-87

18 వ సంయుక్త వారము!

కుటుంబములకు ఉత్తమకథావస్తువు

ప్రసాద్ ప్రొడక్షన్స్:

ససురాల్

తా॥ రాజేంద్రకుమార్, సరోజాదేవి, డేవిడ్, సుభాషిణి.

రాయల్ - హైదరాబాద్.

ప్యారడైజ్ - సికింద్రాబాద్

ఆటలు: 3-00, 6-15, 9-30

8 వ వారం: రమేష్ - నిజామాబాద్

7 వ వారం: రీగల్ లాతూర్.

4 వవారం! చంద్రకాంత్ రాయ్‌చూర్. లక్ష్మి నాందేడ్.

సైదియా- పారంగాబాద్

—ప్రసాద్ పిక్చర్స్ విడుదల.

(Trupix)

6 వ వారం!

మహత్తర చారిత్రక కథావస్తువు.

గీతా పిక్చర్స్

ఋష్యశృంగ

చిత్రా సికింద్రాబాద్. రీగల్ హైదరాబాద్.

ఆటలు: 2-30, 6-00, 9-30.

లక్ష్మి వరంగల్

శ్రీ వేణువల్ ఆర్టుపిక్చర్స్ విడుదల

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ యొక్క ఉత్తర్వుల ప్రకారము

ఖాళీగా స్వాధీనములోవున్న స్థలి

రెండు ఫలవంతమైన మరియు విలువగల ఆస్తుల వేలము

రేపు ఆదివారము నాడు (18-6-1961)

ప్రథమవేలము రేపు ఉ॥ 10-00 గంటలకు:

అమీర్ పేటలో, గిన్‌ల్యాండ్ నుండి అమీర్ పేటకు పోవు సిమెంటు రోడ్డుమీద, బాగా విస్తరింపబడిన ప్రదేశములో నె. F-1-58 గల ఒక రెండంతస్తుల బంగళ మరియు 45,400 చ. గ॥ విస్తీర్ణముగల ఖాళీ స్థలము.

రెండవ వేలము రేపు సా॥ 4-00 గం॥ రైన్‌బజార్.

సికింద్రాబాద్ బాగా విస్తరింపబడిన బాలంరాయ్ సేవర్స్‌లైన్స్ ప్రాంతములో బేగంపేట ఎయిర్‌పోర్టుకుపోవు రోడ్డుమీద ఒక గొప్ప విశాలమైన నె. 152 గల రెండంతస్తుల బంగళ మరియు 15,300 చ. గ॥ విస్తీర్ణము గల ఖాళీస్థలము.

రెండు స్థిరాస్తులు ఆయాస్థ లములయందే వేలం వేయబడును.

వివరములకు సంప్రదించండి.

జె. మూసా అండ్ సన్స్

గవర్నమెంట్ అండ్ పబ్లిక్ ఆక్షనీర్స్.

దివాన్ దేవిడి. హైదరాబాద్, (ఆం.ప్ర) ఫోన్: 5111.

14 వ సంయుక్త వారం!

జెమినీ వారి

ఘుంఘట్

(హిందీ)

తా: వీనారాయ్, ఆసాపరేఖ్, భారత్ భూషణ్, ప్రదీప్ కుమార్, ఆగ, కన్హయలాల్, మినో ముంతాజ్.

బసంత్- హైద్రాబాద్

(కాచిగూడ బస్‌స్టాండ్ వద్ద)

ప్రతి రోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.

10 వ వారము!

ఫిల్మ్ యు గ్స్:

ఆస్కాపంచి

తా: రాజేంద్రకుమార్, వైజయంతిమాల, రాజ్ మెహర,

అశోక్ హైద్రాబాద్. మనోహర్ సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు: 3-0, 6-00 మరియు 9-30 గం॥

—శ్రీ జాలాజీ పిక్చర్స్ విడుదల.

8 వ సంయుక్త వారం!

జటనగరములలో విజయవంతముగా నడచుచున్న అసమాన గాథాచిత్రము

పీనస్ పిక్చర్స్:

నజ్రాన

తారాగణం: రాజ్‌కపూర్, వైజయంతిమాల, ఉషాకిరన్, ఆగ

జమ్రుద్ మహల్ హైద్రాబాద్.

(పర్ కండిషన్డ్ థియేటర్)

ఆదివారం 4 ఆటలు: ఉ॥ 11-0, 2-30, 6-00, 9-30.

ఇతర రోజులలో 3 ఆటలు: 12-30, 4-00, 9-30.

అజంతా సికింద్రాబాద్.

శుక్ర, శని, ఆదివారములు: 3 ఆటలు: 2-30, 6-0, 9-30.

న్యూమదన్- గుల్బర్గా. విజయ- లాతూర్. గుల్జార్- బిదర్. —మూవీస్ ప్రయివేట్ లి. విడుదల.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం

సాంకేతిక విద్యాశాఖ

వృత్తిపనివారికి శిక్షణాపథకం- ప్రవేశాలు- విస్తరణ పథకం

వృత్తిపనివారు గావటానికిచ్చే శిక్షణా పథకంకింద దిగువ పేర్కొన్న పారిశ్రామిక శిక్షణా సంస్థల్లో ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, వెల్డర్ వృత్తులలో శిక్షణ పొందడానికి దరఖాస్తులు కోరబడుతున్నాయి:

ఆంధ్ర ప్రాంతం

1. పారిశ్రామికశిక్షణసంస్థ, విశాఖపట్నం.
2. పారిశ్రామిక శిక్షణసంస్థ, కాకినాడ.
3. పారిశ్రామిక శిక్షణ సంస్థ, నెల్లూరు.
4. పారిశ్రామిక శిక్షణ సంస్థ, విజయవాడ.

తెలంగాణా ప్రాంతం

1. పారిశ్రామిక శిక్షణాసంస్థ, వరంగల్.
2. భాగీలలో పన్నెండున్నరశాతం షెడ్యూల్డు కులాలు, ఐదు శాతము షెడ్యూల్డు తెగలకు చెందిన అభ్యర్థులకు కేటాయించబడ్డాయి.
3. పై వృత్తుల శిక్షణకు గడువు రెండు సంవత్సరాలు. ఫ్యాక్టరీలలో నిర్బంధ క్రియా శిక్షణ ఆరు నెలలు కూడా అందులో చేరి ఉంది శిక్షణ పొందే అభ్యర్థులు 16-25 సంవత్సరాల మధ్యవయసులో ఉండాలి. ఇతరత్రా తగినవుంటే, వయః పరిమితితో నిమిత్తం లేకుండా రాష్ట్రంలోని మాజీ సైనికులు వ్రేళ్ళానికి అర్హులు. షెడ్యూల్డుకులాలు, తెగలవారికి గరిష్ఠ వయః పరిమితి 28 ఏండ్లు. ఎలక్ట్రీషియన్ వృత్తికి దరఖాస్తులు పెట్టుకునే వారు ఎస్. ఎస్. ఎల్. సి; లేదా హెచ్. ఎస్. సి; లేక మెట్రిక్యులేషన్ పరీక్షలో ఉత్తీర్ణులై ఉండటం అవసరం. కొంతమంది యోగ్యులైనఅభ్యర్థులకు గరిష్ఠ వయః పరిమితి, విద్యార్హతలు సడలించబడుతవి. ప్రవేశానికి స్త్రీలు, పురుషులు ఇరువురూ అర్హులే.
4. శిక్షణ ఉచితం. శిక్షణ తులలో మూడవవంతు మందికి నెలకు రు. 25/-ల చొప్పున స్కాలర్ షిప్‌లు లభిస్తాయి. ఇందులో మళ్ళీ పన్నెండున్నర శాతం షెడ్యూల్డు కులాలు, 5 శాతం షెడ్యూల్డు తెగలవారికి ప్రత్యేకించబడినవి.
5. దరఖాస్తులు సాదా తెల్ల కాగితంపై క్రింది వివరాలతో పూర్తి చేసి పంపాలి.

ప్రవేశానికి దరఖాస్తు ఫారం

చేరగోరే శిక్షణా సంస్థ పేరు ...

(పూర్తి చేసి, చేరదలచుకున్న సంస్థ ప్రిన్స్‌పాల్‌కు పంపాలి)

1. పేరు:-
* చిరునామా:-

(* చేర్చుకున్న తర్వాత స్థానిక అధికారులద్వారా నిజమా, కాదా అని కనుక్కోవటం జరుగుతుంది.)

2. తండ్రి లేక సంరక్షకుని పేరు, వృత్తి, చిరునామా ....
3. వార్త పంపవలసిన చిరునామా.
4. వయస్సు (క్రీస్తుశకం ప్రకారం, దరఖాస్తు పంపే తేదీకి) ... ...
5. విద్యార్హతలు (ఎస్. ఎస్. ఎల్. సి. లేక దానితో సమానమైనపరీక్షలో ఉత్తీర్ణులైతే, వచ్చిన మార్కులు పేర్కొనాలి) ... ...
6. వృత్తిలో పూర్వానుభవము ఏమయినా ... ...
7. షెడ్యూల్డు కులానికి / తెగకు చెందుతావా? -

(సమాధానం అవును లేక కాదు అని)

ఏదో ఒకదానికి చెందితే వివరాలు పేర్కొనాలి.-

8. నిర్వాసుడవా?

(అయితేఅవును లేకపోతేకాదుఅని).-

9. మాజీ సైనికుడవా / సైనికురాలవా?

(అయితే అవును లేక కాదు అని).-

10. కేంద్ర ప్రభుత్వ కార్మిక శాఖ (డి. జి. ఆర్.అండ్ ఇ.) నిర్వహణలో వున్న ఏ శిక్షణా సంస్థలోనైనా నాఇంతకు ముందు చేర్చుకోబడినావా? ... .-
11. పై 10 అంశానికి సమాధానం అవునని అయితే, శిక్షణ కోర్సు ముగియకముందే సంస్థను వదలటానికి కారణాలు ఉదాహరించాలి. ... .-
12. స్కాలర్ షిప్ కోసం అభ్యర్థి స్తుంటే, అభ్యర్థి ఆర్థిక పరిస్థితి.

(I) అభ్యర్థి పూర్తిగా లేక కొంతవరకైనా తండ్రి లేక బంధువు లేక సంరక్షకునిపై ఆధారపడినాడా? ...

(II) తల్లిదండ్రులు / సంరక్షకుని వెలవారీ సగటు ఆదాయం -

(III) తల్లిదండ్రులు / సంరక్షకుడు ఏటా చెల్లించే ఆదాయం పన్ను.-

(IV) తల్లిదండ్రులు / సంరక్షకుడు ఏటా నిర్బంధంగాచెల్లించే ప్రావిడెంట్ ఫండ్ లేక భీమా ... ... -

(V) అభ్యర్థి, / లేక తల్లిదండ్రులు/ సంరక్షకుడు కాపురం స్వంత గృహంలోనా లేక అద్దె ఇంట్లోనా? ... ...

(VI) తల్లిదండ్రులు / సంరక్షకునిపై ఆధారపడివున్నవారి సంఖ్య .-

(VII అభ్యర్థిపై ఆధారపడివున్నవారి సంఖ్య ... ... -

13. అభ్యర్థి శిక్షణ పొందగోరే వృత్తి పేరు, అధికక్రమంలో 1 ... ... 2 ... ... 3 ... ... 4 ... ...

నగర వార్తలు

ఆంధ్ర ప్రాచ్య కళాశాల

వేనివెలవుల పిమ్మట ఆంధ్ర ప్రాచ్య కళాశాలతెరువబడినది. ఉస్మానియా విశ్వ విద్యాలయమునకు చెందిన యీ శ్రీంది ప్రాచ్య విద్యా పరీక్షలకొరకు విద్యార్థులకు శిక్షణమొసగబడును. 1 ఎంట్రన్సు 2 డిప్. ఓ. ఎల్. (ప్రథమ ద్వితీయ సంవత్సరములు) 3 బి. ఓ. ఎల్. (ప్రథమ- ద్వితీయ) తెలుగు ప్రధానముగాగల యీ పరీక్షలకు సంబంధించిన సంస్కృత ముహిందీ- ఇంగ్లీషుభాషలలోనిపాఠ్యాంశముల బోధనమునకు ప్రత్యేకముగా వ్యవస్థ కల్పింపబడినది. కళాశాలలో చేరగోరు విద్యార్థులు తమ యభ్యర్థన పత్రములను జూన్ 30వతేదీ లోపున కళాశాలాధ్యక్షునిపేర పంపుకొనవలెను.

చిన్నతరహా పరిశ్రమల ఫెడరేషను

చిన్నతరహా పరిశ్రమల ఫెడరేషన్ సమావేశం జరిగి శ్రీ కృష్ణ ఘాత్ దాని అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడుగా జహాంగీర్ అన్సారీ, కార్యదర్శిగా అబ్దుల్ హక్ ఎన్నుకోబడ్డారు. 11మంది కార్యవర్గ సభ్యులుగా కూడా ఎన్నికయ్యారు.

కార్మిక విద్యా కేంద్ర కార్యాలయం మార్పు

కార్మికుల విద్యా కేంద్ర కార్యాలయం సుగురమంజిల్ నుండి రోమల్ గూడలోని 1-2-82 నంబరుగల ఇంటికి మార్చబడింది.

నిర్బంధ ప్రాథమిక విద్యా ప్రచారము.

సోషల్ సర్వీస్ ప్రాథమిక పాఠశాల బాలబాలికల ద్వారా, నిర్బంధ ప్రాథమిక విద్యాచట్టాన్ని అనుసరించి ఆ చట్టానికి సంబంధించిన(16)సూత్రాలు, లిఖింపబడిన అట్టలను ధరించి పెద్దఊరేగింపు, విద్యా ప్రచారము నిమిత్తం దత్తానగర్, హిమాయత్ నగర్ బస్తీ ఏర్యాలలో చేయబడినది. ఆ ప్రాంతంలో ప్రతియింటికేగి 6- 7 సంవత్సరముల వయస్సుగల చదువుకొనే బాలబాలికలందరిని విద్యాభ్యాసము చేయవలసినదిగా ప్రోత్సహించినారు. ఇట్లు ఒక వారం రోజులు పాఠశాల బాలబాలికలు నిర్బంధ ప్రాథమికవిద్యను ప్రచారము గావించినారు.

పైన 1 నుంచి 12 అంశాలలోనూ ఇచ్చిన సమాచారం నాకు తెలిసినంత వరకు సరియైనదేనని నర్టిఫై చేయుచున్నాను.

శిక్షణకు ఎన్నుకున్నట్లయితే, ఏ శిక్షణాసంస్థ లేక కేంద్రంలో కేటాయిస్తే అక్కడే శిక్షణ పొందడానికి నేను తయారుగా ఉన్నాను.

నేను "కాపన్ మసీ" గారు. 10 లు డిపాజిట్ చేయవలసి ఉందనీ, కేంద్రం క్రమశిక్షణకు కట్టుబడిఉంటాననీ, నాకు అప్పగించబడిన పరికరాలు జాగ్రత్తగా చూసుకుంటాననీ కోర్సు ముగియకముందే మధ్యలో స్వచ్ఛందముగా మానుకోననీ హామీ ఇవ్వవలసి ఉంటుందని నాకు అర్థమయింది, పై హామీలను నేను భంగమొనరించినట్లయితే, నా శిక్షణకై వ్యయపరచిన ఖర్చులను లేదా వారుఖాయించిన తగినంత మొత్తాన్ని నా దగ్గరనుండి ప్రభుత్వం రాబట్టుకొనే హక్కును నేను ఆమోదిస్తున్నాను. శిక్షణాకేంద్రములో చేరగానే నిర్ణీతఫారము మీద అలాంటి హామీ యివ్వటానికి, నా తండ్రి లేక సంరక్షకుని నుంచి, ఇంతో తగిన వ్యక్తినుంచి హామీలు కూడా వ్రాయించి ఇవ్వడానికి సిద్ధముగా ఉంటాను. ప్రాస్పెక్టస్ లో పేర్కొన్న అప్టిట్యూడ్ (aptitude) పరీక్షలో ఉత్తీర్ణం కానట్లయితే శిక్షణా కోర్సు పూర్తిచేయడానికి నాకెలాంటి క్లెయిం ఉండదని నాకు తెలుసు.

.....

తేదీ:- అభ్యర్థి సంతకం

6. ఇంటర్వ్యూకి పిలిచి నప్పుడు వయస్సు, విద్యార్హతలను ఋజువు పరచే సర్టిఫికెట్లు సమర్పించాలి. ఇంటర్వ్యూ తేదీని ఆయాసంస్థలప్రిన్సిపాల్ నేరుగా అభ్యర్థికి తెలియపరుస్తారు. ప్రిన్సిపాళ్ళకు దరఖాస్తులు అందవలసిన ఆఖరు తేదీ 30-6-1961.

7. ఆంధ్రప్రాంతం నివాసంగాగల అభ్యర్థులు ఆ ప్రాంతంలోని సంస్థలలో ప్రవేశాలకే అర్హులు. అలాగే తెలంగాణప్రాంతం నివాసంగాగలఅభ్యర్థులు తెలంగాణా ప్రాంతంలో ఉన్న సంస్థలలో చేరడానికి మాత్రమే అర్హులు.
8. ఇంటర్వ్యూకి పిలిచిన అభ్యర్థులు స్వంత ఖర్చులతో హాజరవవలసి ఉంటుంది.
9. దరఖాస్తులు ఏ సంస్థలో చేరదలిచారోఆసంస్థప్రిన్సిపాల్ కేపంపాలి. అంతేగాని ఒకసంస్థలో చేరగోరేవారు మరోసంస్థ ప్రిన్సిపాల్ పేర దరఖాస్తు పంపితే ఆ దరఖాస్తు పరిశీలించబడదు.

హైదరాగూడ, డైరెక్టర్
హైదరాబాద్. సాంకేతికవిద్యాశాఖ
ఆంధ్రప్రదేశ్

గాంధీ ఆస్పత్రిలో మందుల గల్లంతు

వార్డుబాయ్ అరెస్టు

హైదరాబాద్, జూన్ 16

సికింద్రాబాదు గాంధీ వైద్యశాలకు చెందిన అపరేషన్ థియేటర్‌లో సుమారు 4 వందలు విలువచేయుమందులు నిన్న దొంగిలింపబడ్డాయని తెలుస్తున్నది. నగర పోలీసు సిబ్బంది యీ సందర్భములో అన్సారీ అనే (ఆస్పత్రి వార్డు బాయ్‌ని) వానిని అరెస్టుచేసి, ఆస్పత్రి అపరేషన్ థియేటర్‌లో పోయిన మందులలో సగముకు పైగా వానివద్ద వశపరచుకొన్నారని యీ విషయంలో యింకా దర్యాప్తు జరుగుచున్నదని కూడ తెలుస్తున్నది.

బెంగాలు బిహారు బొగ్గు గనులు

సుదూర ప్రాంతాలకు రవాణా ఏర్పాట్లు

న్యూఢిల్లీ, జూన్ 16

బెంగాల్, బీహారు బొగ్గు గనుల నుండి సుదూరముగా వున్న ప్రాంతాలకు బొగ్గు సప్లయిలను పెంపొందించుటకు భారత ప్రభుత్వము ఇటీవల చాలా చర్యలు తీసుకుందని కేంద్ర ఉక్కుగనులూ, ఇంధన మంత్రిత్వశాఖ నిన్న ఒక పత్రికా ప్రకటనలో తెలియజేసింది అందులోఇంకా ఈ వివరాలున్నాయి. దేశపు మొత్తము బొగ్గు ఉత్పత్తిలో దాదాపు 80శాతం యీ బొగ్గు గనులలోనే ఉత్పత్తి అవుతోంది.

ముఘల్ సరాయ్‌కి ఉత్తరానఉన్న రాష్ట్రాలకు అంటే ఉత్తర ప్రదేశ్, ఢిల్లీ, రాజస్థాన్, పంజాబురాష్ట్రాలకు యీ బొగ్గు గనులనుంచి బొగ్గుసరఫరా అవుతోంది. ఆప్రాంతాలకు రోజుకు దాదాపు 2600 వేగన్లలో చొప్పున ప్రస్తుతము మొత్తము సరుకులు రవాణా అవుతున్నాయి. అందులో దాదాపు 1900 వేగన్ల బొగ్గు రవాణా అవుతోంది, వచ్చే జూలై నుంచి అటువైపునకు బొగ్గు రవాణాను రోజుకు దాదాపు 200 వేగన్ల చొప్పున పెంపొందించాలని రైల్వేల ఉద్దేశము.

నౌకలద్వారా బొగ్గు రవాణాను కూడా పెంపొందిస్తారు. ప్రస్తుతము సాలీనా దాదాపు పదిలక్షల టన్నుల బొగ్గు కలకత్తా నుంచి తీరస్థ రాష్ట్రాలకు రవాణా అవుతోంది. దీనిని కూడా సాలుకు దాదాపు 31 లక్షల టన్నులకు పెంపొందించాలని తలపెట్టారు.

నౌకల ద్వారా బొగ్గు రవాణా చేయడానికి ఛార్జీ రైళ్ళ ద్వారా రవాణా చేయడానికి అయ్యే ఛార్జీకంటే హెచ్చు. అందువల్ల వాడకందారుకు రైలుఛార్జీతో సమమైన ఛార్జీకి నౌకలద్వారా బొగ్గురవాణా చేయడానికి పబ్లిసిటీ పథకము ప్రవేశపెట్టబడింది. ఇందుకు అయ్యే ఖర్చుకు గాను బొగ్గుగనులనుంచి విడుదలయ్యే బొగ్గుపై టన్నుకు 80 నయాపైసల చొప్పున 8-6-61 వ తేదీనుంచి సెస్సు విధించబడుతోంది. ఇప్పుడు విధించబడుతున్న సెస్సు (టన్నుకు 88 న. పై. సు) కూడా కలుపుకుంటే, బొగ్గు గనులనుంచి పంపబడే బొగ్గుపై టన్నుకు మొత్తము రు. 1.68 న. పైసెస్సు విధించబడుతోందన్న మాట.

పై చర్యలకు తోడు, బయట బొగ్గుగనుల నుంచి అంటే మధ్య ప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, రాష్ట్రాలలోని బొగ్గు గనులనుంచి కూడా ఇతోధికముగా బొగ్గును రవాణా చేసేందుకు శ్రద్ధ వహించబడుతుంది. ఇందువల్ల బొగ్గురవాణా విషయమై బెంగాలు, బీహారు బొగ్గు గనులపై ఇప్పుడున్న ఒత్తిడి మరింత తగ్గుతుంది.

విజయవాడ నీటిసరఫరా పథకం

హైదరాబాద్, జూన్ 16

విజయవాడ నీటిసరఫరా పథకానికి సంబంధించి ఒక ఇంగ్లీషు దినపత్రిక 1961 మే 25 వతేదీ సంచికలో ప్రకటించిన వార్తలో మే 29 వ తేదీన విజయవాడలో మకాం చేసివున్న ప్రజాఆరోగ్యశాఖ సూపరింటెండింగ్ ఇంజనీరు "ప్రస్తుతం నీటిసరఫరా తగినంతగా లేకపోవడానికి కారణం కృష్ణలంకలోనిగొట్టపుబావుల వినియోగంలోనూ, పంపింగ్ విధానంలోను లోపాలువుండటమే"నని వివరించినట్లు వ్రాయబడినది.

ఈవార్తపూర్తిగా నిరాధారమైనది. ఎందుచేతనంటే అసలు సూపరింటెండింగ్ ఇంజనీరు ఆ పత్రికా విలేఖరితో ఏ విషయము కూడా ముచ్చటించనే లేదు.

న్యూయార్కు పత్తి

న్యూయార్కు,	జూన్ 16
ప్రారంభం	33-29
ముగింపు	33-38

(1 వ పేజీ తరువాయి)

అడవి భూముల నుంచి క్రమణ చార్లను తొలగించటంవల్ల పర్వత పరిస్థితులను ఆయన ప్రస్తావించి శ్రీ గోపాలన్ యీ సందర్భంలో ఎందుకు ఉపవాసదీక్షకు పూనుకొన్నది తనకు అర్థంకావటంలేదని, రైతులకు కేటాయించిన భూములను వారు స్వాధీనం చేసుకోకుండా, వారు సత్యాగ్రహం చేస్తామని యిచ్చిన నోటీసుకు సంబంధించిన వివరాలు తనకు తెలియలేదన్నారు.

శ్రీ గోపాలన్ చేస్తున్న నిరశన వ్రతం యీ వ్యవహారానికి తాను ముడిపెట్టవుంటే తాను క్షమార్హుడనని చెప్పి యీ సమస్యను పరిష్కరించవలసిందని తనవద్దకువచ్చిన ప్రతినిధి వర్గాలకు హామీలు యివ్వటం జరిగిందని ఆ విధంగా రాయబారం వచ్చిన వారిలో ఆసెంబ్లీ ప్రతిపక్ష వర్గ సభ్యులు ఉన్నారని, ఆ మరావతిలో నివారికి అన్నివిధాల సహాయ సహకారము లందచేయ బడతాయని వ్యవసాయ మంత్రి శ్రీ పాలన్ చెబుతూ అన్ని సమస్యలు పరిష్కార మయ్యాయని చెప్పటంలేదని ప్రభుత్వం తన వీలు ఉన్నంతవరకు కృషిచేయడానికి నిశ్చయించిందన్నారు.

శ్రీ గోపాలన్ ఆరోగ్యం

లోకసభలోని కమ్యూనిస్టువర్గ ఉపనాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ శరీర పరిస్థితి నేడు యింకా బలహీనమయినదని తెలుస్తున్నది.

శ్రీ గోపాలన్ శరీరంలోని రక్తములో చక్కెర లేనందువలన ఈరోజు ఉదయం మూర్ఛిల్లగా వెంటనే ఆయనకు అమ్మోనియా స్పిరిట్ వాడగా మరల తెలివిలోకివచ్చారని గోపాలన్‌ను చూస్తున్న ఆస్పత్రి డాక్టర్లు ప్రకటించారు.

ఫాకో-ఇ.ఎం.ఎస్. సంప్రదింపులు

కొట్టాయంలోని రహదారి బంగ్లాలో నిన్న కేరళ రాష్ట్ర హోంమంత్రి శ్రీ పి. టి. ఫాకో, అసెంబ్లీ ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఇ. యం. ఎస్. నంబూద్రిపాద్‌లు సమావేశమయి సంప్రదింపులు జరిపారు. ఈ సమావేశం నిమిత్తం హోంమంత్రి నిన్న మధ్యాహ్నం యిక్కడకు వచ్చారు. శ్రీమతికె. ఆర్, గౌరి (కమ్యూనిస్టు శాసనసభ్యురాలు) కూడాసంప్రదింపులలో పాల్గొన్నారు. అమరావతి ప్రాంతంలో నివసిస్తున్నవారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించుటకై సమావేశం జరిగినప్పటికి దానిలో ఈ అంశమును వారుభయులు ప్రస్తావించలేదని ఆ ప్రదేశంలో ప్రశాంతవాతావరణాన్ని నెలకొల్పుటకయి అక్కడ తటస్థించిన పరిస్థితులను అవగాహన చేసుకొనుటకు యిద్దరూప్రయత్నించారని తెలుస్తున్నది. ఈ సంప్రదింపులు ఈవాళకూడా జరుగుతాయట.

సంప్రదింపులు జరిపిన అనంతరము నిన్నరాత్రి తిరువనంతపురానికి వెళ్ళుతున్నానని మాత్రం శ్రీ నంబూద్రిపాద్ పి. టి. ఐ. విలేఖరికి తెలియజేశారు. హోంమంత్రికూడఅక్కడనుంచికేరళ రాజధాని నగరానికి రేపో మాపో బయలుదేరి వెళుతారని, అక్కడ మరల సంప్రదింపులు కొనసాగింపబడగలవని తెలుస్తున్నది.

కేంద్ర రెవిన్యూ వసూళ్లు

న్యూఢిల్లీ, జూన్ 16

కేంద్ర ప్రభుత్వం విధించిన ఎక్సైజు సుంకాలద్వారా 1961 ఏప్రిల్ లో వచ్చిన ఆదాయము రూ. 5.66కోట్లు. 1960 ఏప్రిల్ లో వసూలయిన మొత్తం రూ. 50.30 కోట్లు. వివిధ వస్తువులక్రింద 1961 ఏప్రిల్ లో వసూలయిన ఆదాయము వివరాలు రూ. లక్షలలో దిగువ ఇవ్వబడినవి:

కస్టమ్స్ 14.85 బొగ్గుసెస్సు, ఉప్పు సెస్సుకాక కేంద్ర ఎక్సైజు సుంకాలు 85.12. కార్పొరేషన్ పన్ను 2.43 రాబడి పన్ను 4.58 మరణసుంకం, 18 సంపదపై పన్ను 24, ఖర్చుపై పన్ను 2 కానుకలపై పన్ను 0 నల్లమందు 29 మొత్తం. 07.66

గణతంత్ర పరిషత్తు పార్టీ నాయకుని ఎన్నిక

భువనేశ్వర్, జూన్ 16

ఒరిస్సా రాష్ట్ర శాసనసభకు కొత్తగా ఎన్నికయిన గణతంత్ర పరిషత్తు సభ్యులు నిన్నసమావేశమై అసెంబ్లీలో తమ పార్టీనాయకునిగా పాట్నామహారాజా ఆర్.ఎన్. సింగ్‌దేవ్‌ను ఎన్నుకున్నారు. ఉపనాయకుడుగా శ్రీ రఘునాథ మిశ్రా యెన్నికయినారు. ఒరిస్సా శాసనసభలోఉన్న 141 స్థానాలలో 87 స్థానాలకు పరిషత్తు సభ్యులు ఎన్నికయినారు. పూర్వపు మిశ్రమ మంత్రివర్గములో ఆరోగ్యశాఖామంత్రిగా వ్యవహరించిన శ్రీ రాంప్రసాద్ మిశ్రా పార్టీ చీఫ్‌విప్‌గా ఎన్నికయినారు. ఇలిగి రాజా శ్రీ రాజేంద్ర చంద్ర మర్దరాజ్ హరిశ్చంద్ర పార్టీ కార్యదర్శిగా యెన్నికయినారు

పంటలను పాడుచేసే క్రిముల సంహారానికి కొత్త యంత్రం

లండన్, జూన్ 15

అరపైంట్ మందును 25,000ఘనపుటడుగుల ప్రాంతములో నింపి పంటలను పాడుచేసే క్రిములను సంహరించే కొత్తరకము యంత్రమును కేంబ్రిడ్జిలో జులైలో జరిగే ప్రదర్శనలో చూపిస్తారు. ఒకటింపాతిక నిమిషంలో 25,000 ఘనపుటడుగుల ప్రాంతాన్ని క్రిమి సంహారక ఔషధముతో నింపుతుంది ఈ యంత్రము. తోటలను పెంచేవారికి చాలా బాగా ఉపయోగపడుతుంది. ఈ యంత్రములో ఒక ఇలెక్ట్రిక్ మోటార్ సహాయంతో వేగముగా తిరిగే "పంకా" గుండ్రటి విళ్ళు ఉంటవి. మందును అవి బయటికి చిమ్ముతవి. పొడవు 20 అంగుళాలు. వెడల్పు 12 అంగుళాలు సులభంగా ఎక్కడికి పడితే అక్కడికి తీసుకువెళ్ళవచ్చు. 5 పైంట్ల మందు పట్టేటాక్కం ఉంటుంది. మొత్తము యంత్రం బరువు 18 పౌన్లు. పాలకేంద్రాలూ, ఆహార పదార్థములను నిలవచేసే కేంద్రాలలో క్రిముల సంహారానికి కూడా బాగా ఉపయోగపడుతుంది.

పాత ఇనుముకు బదులుగా ఉక్కు-దిగుమతి

హైదరాబాద్, జూన్ 16

1961-62 వ సంవత్సరంలో పాత ఇనుపముక్కలకు బదులుగా ఉక్కును దిగుమతి చేసుకోవడానికి తన కార్యాలయం అనుమతి పత్రాలు జారీచేస్తుందని కలకత్తాలోని ఇనుము, ఉక్కు కంట్రోలరు ప్రకటిస్తున్నారు.

ఎగుమతి లైసెన్సుల కొరకు పెట్టుకునే దరఖాస్తులను సాధారణంగా కనిసం 2000 టన్నుల ఇనుపముక్కల ఎగుమతి జరిగిన తరువాతనే గాని పరిశీలించడమవుతుంది. ఇటువంటి దరఖాస్తులతో పాటు సాహ్యాధారంగా విదేశ మారకం అర్థించే పద్దైన షెడ్యూల్ బ్యాంకుచే ధ్రువపరచబడిన పత్రాలను జతపరచవలెను

1960-61 వ సంవత్సరానికి వస్తు మార్పిడి పద్ధతి మీద దిగుమతి లైసెన్సులు మంజూరైన సంస్థలకు వాటికి నిర్ణయించిన కోటా మేరకు మాత్రమే వస్తు మార్పిడి పద్ధతిమీద సరుకు ఎగుమతి చేయడానికి అనుమతి ఇవ్వబడుతుంది. నిర్ణీత కోటా పరిమితులు ఆయా సంస్థలకు వ్యక్తిగతంగా తెలియజేయబడుతున్నాయి. కొత్తగా ఎగుమతి లైసెన్సు కొరకు దరఖాస్తులు పెట్టుకునే సంస్థలకు 1961-62 వ సంవత్సరానికై 10,000 టన్నుల చొప్పున కోటా నిర్ణయించబడినది.

కొత్తగా లైసెన్సులు పొందదలచిన వారు తమ ప్రతిపాదనలను కలకత్తా 88 నేతాజీ సుభాస్ రోడ్డులోని ఇనుము, ఉక్కు కంట్రోలరుకు యీ నెల 30 వ తేదీలోపుగా అందజేయవలెను. ఈ ప్రకటన చేయడానికి పూర్వమే పై కార్యాలయానికి పంపిన ప్రతిపాదనలు పరిశీలింపబడవు. కాబట్టి మళ్ళీ కొత్తగా తమ ప్రతిపాదనలను పంపించవల్సి వుంటుంది.

నిలుపుదల అయిన పరీక్షా ఫలితాలు

నిజామాబాదు, జూన్ 16

నిజామాబాదు మల్టీపర్పస్ హైస్కూలుకు చెందిన కొంత మంది విద్యార్థుల పరీక్షా ఫలితాలు నిలుపుదలచేయబడ్డాయని తెలుస్తున్నది. ఈ విద్యార్థుల తరపున శ్రీయుతులు ఎల్లారెడ్డి, కిషన్ రావులు డి.పి.ఐకి విద్యాశాఖకార్యదర్శికి, ప్రభుత్వ పరీక్షల నిర్వహణాధికారికి మెమొరాండాలను సమర్పించారు. ఈయిద్దరు ప్రముఖులుపరీక్షల నిర్వహణాధికారిని కలుసుకొనగా, ఆయన యీ విద్యార్థులపరీక్షా ఫలితాలు త్వరలో ప్రకటించబడతాయని చెప్పినట్లు తెలుస్తున్నది. (మా. వి.)

గద్వాల-రంగాపూర్ రోడ్డు

హైదరాబాద్, జూన్ 16

మహబూబ్ నగరం జిల్లాలో గద్వాలనుంచి రంగాపూర్ వరకు రోడ్డు నిర్మించడానికై మొదట మంజూరైన రు. 6.65 లక్షల అంచనా వ్యయానికిబదులుగా ఇప్పుడు రు 8 25 లక్షల అంచనా వ్యయాన్ని, యీ పథకాన్ని అసంపూర్ణంగా మిగిలివున్న పనిగా తృతీయ ప్రణాళికలో చేర్చడం వర్తమాన సంవత్సరపు బడ్జెటులో నుంచి ఈపనికై ఖర్చుచేయడం అనే షరతులకు లోబడి ప్రభుత్వం అంగీకరించింది.

నెల్లూరులోని క్రైస్తవ వైద్య కళాశాలకు చెందిన డాక్టరు జాకబ్ చందీ, హైదరాబాదు సుల్తాన్ బజారులోని ఐ. ఎం. ఏ. హాలులో ఈ నెల 18వ తేదీ సాయంత్రం 6 గంటలకు ఉపన్యసిస్తారు ఈ సంవత్సరం అరుదు స్మారకోపన్యాసం చేయడానికై ఆయన ఆక్కడికి వచ్చారు.

పరిచాయతీ రద్దు

హైదరాబాద్, జూన్ 16

నూర్పుగోదావరిజిల్లా రాజోలు తాలూకాలోని మల్కిపురంపంచాయతీని 1931 జూలై 1వతేదీ నుంచి రద్దుపరచడానికి రాష్ట్ర స్థానికపరిపాలనాశాఖడైరెక్టరుఆదేశించారు. ఈపంచాయతీని తిరిగి 1961 సెప్టెంబరు 1వతేదీ నుంచి పునరుద్ధరించడానికికూడఆయన ఉత్తర్వు చేశారు.

శాంతికి భగవంతునితో ప్రార్థించుచు తీర్మానించిరి.

బంచరాయి భూములు 10 వశాతం కంటె తక్కువ బంచరాయివున్న గ్రామాదులందు, బంచరాయి భూముల పంచకూడదనియు, వెనుకబడిన వర్గాలవారికి భూములిచ్చుటకు నిశ్చయించినందున "యాదవులు" వెనుకబడిన వర్గీయులే కావున, వారికి కూడ తక్ అవకాశము యివ్వవలెనని ప్రభుత్వమును కోరుచు నురోతీర్మానం చేయనైనది.

ఉన్ని, పాలు, గొర్రె, మేకల వ్యాపార సహకార సంఘములు ఏర్పరుచుకొని యాదవులు తమ ఆర్థికాభివృద్ధికి యత్నిస్తూ బాలబాలికలకు తప్పకుండ విద్య నేర్పించాలనియు జూన్ నెలలో గుంటూరులో ప్రారంభించనున్న యాదవ హాస్టల్‌లో ఆంధ్ర, తెలంగాణ ప్రాంతయాదవ విద్యార్థులుచేరి అవకాశమును ఉపయోగించుకొనవలెనని యీ సమావేశంలో కోరనైనది.

అఖిల భారత స్థాయిలో రెండు యాదవ సంస్థలున్నందున అట్టి ఉభయ సంస్థలు ఏకీకరణ జరుగు పర్యంతం, తమ సంఘాన్ని దేనికి అనుబంధ సంస్థగా చేయకూడదనికూడ తీర్మానించ బడింది.

జోగిపేటలో యాదవుల సంఘ స్థాపన

జోగిపేట యాదవులు స్థానిక పార్వతీదేవాలయంలో సమావేశమై జోగిపేట యాదవసంఘాన్నిస్థాపించుకున్నారు.

కార్య నిర్వాహక సంఘాధ్యక్షులుగ శ్రీ అతినరం పోచయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనారు. కార్యదర్శిగ శ్రీ జొన్న మల్లయ్య, కోశాధికారిగ శ్రీ అంకం విఠల్, సభ్యులుగ శ్రీయుతులు రేవెటి వెంకప్ప, రేవెటి బుచ్చప్ప, రేవెటి నారాయణ, పెంటయ్య గారలుకూడ ఏకగ్రీవంగా ఎన్నుకోబడినారు.

ఈసంఘం యాదవుల సంక్షేమమునకై, వారి ఆర్థికాభివృద్ధికై కృషి చేయుటకు దీక్షవహించింది.

రాకపోకలు

ధర్మాదాయాలు, సమాచార శాఖల మంత్రి శ్రీ బుర్రా వెంకటయ్య మే నెల జూన్ 30వతేదీ మధ్యాహ్నం 1-30 గం.లకు బయలుదేరి భువనగిరి వెళ్తారు. 21వతేదీ మధ్యాహ్నం2గం.లకు రాజధానికి చేరుకుంటారు.

ఆర్థిక, న్యాయశాఖలమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి జూన్ 19వతేదీ ఉదయం 8గంటలకు బయలుదేరి ఖమ్మం, వైర, భువనగిరిలకు వెళ్తారు. జూన్ 20వతేదీ రాత్రి 11 గంటలకు నగరానికి చేరుకుంటారు.

లఘుపరిశ్రమలు, ఎక్సైజు శాఖల మంత్రి కొండా లక్ష్మణ్ బాపూజీ జూన్ 17వతేదీ ఉదయం 5-30 గం.లకు బయలుదేరి కరీంనగరం వెళ్ళి, మార్గంలో లక్సెట్టిపేట, వరంగల్, జనగామలను సందర్శించి అదేరోజు రాత్రి 8-30 గం.లకు రాజధానికి తిరిగి వస్తారు.

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రిణి శ్రీమతి మాసుమా బేగం అనన్పూర్ లో రెండురోజులుండి జూన్ 17వతేదీ మధ్యాహ్నం 12-7 గంటలకు అక్కడినుంచి బయలుదేరి బలసూర్ వెళ్తారు. అక్కడ ఒరిస్సా రాష్ట్ర మహిళామహాసభలో పాల్గొని జూన్ 20వతేదీ ఉదయం 10-30 గం.లకు హైదరాబాద్‌కు చేరుకుంటారు

సెంట్రల్ రైల్వే

ప్రకటన

1961 ఏప్రిల్ 1 తేదీ నుండి ప్రయాణీకుల సౌకర్యము కొరకు మహమ్మదాబాద్ బీదర్ మరియు రాయ్‌చూర్‌ల మధ్యన రైళ్ళ నెంబర్లు 485/484 మరియు 488/487లను ద్వారా 3వ తరగతి సూపర్ కంపార్టుమెంటు నడుప బడునని ఇందు మూలమున ప్రయాణీకులకు తెలుపనైనది.

సెంట్రల్ రైల్వే

నోటీసు

బొంబాయి వి. టి. మరియు కొచ్చిన్ హార్బర్ టెర్మినస్ మధ్య నడచు ప్రత్యేక రైళ్ళుబొంబాయి వి. టి. యందు 1961 జూన్ 22 అండ్ 29 తేదీలు ఉ॥ 10 5 గం. మరియు తిరిగి వచ్చే ప్రత్యేక రైళ్ళు కొచ్చిన్ హార్బర్ టెర్మినస్ యందు 1961 జూన్ 24 తేదీ 19-05 గం. బయలు దేరునని తెలుపనైనది. యిప్పుడు నడువవు.

స్త్రీలకు, పురుషులకు, పిల్లలక